RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 81 పేజీలు: 08 శుక్రవారం5 సెప్టెంబర్2025



## ప్రైవేట్‌కు ఆరోగ్యశ్రీ

ప్రజా గొంతుక డెస్క్ ఏపీ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం ఆరోగ్యశ్రీ (ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్ట్)ను ప్రైవేటు సంస్థలకు అపగించనున్నారు.ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ పథకాలను కలిపి హైబ్రీడ్ మోడ్‌లో యూనివర్శల్ హెల్త్ పాలసీని రూపొందించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ మేరకు వైద్య ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ ఇచ్చిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించినట్లు తెలిపారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకుబీమా కంపెనీ ద్వారా కుటుంబానికి ఏడాదికి రూ. 2. 5లక్షల వరకు, ట్రస్టు ద్వారా రూ. 25 లక్షల వరకు కవరేజ్ ఉంటుందని అన్నారు. దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న కుటుంబాలకు ఏడాదికి రూ. 2 నుంచి 5లక్షల వరకు బీమా కవరేజ్‌ను అందిస్తామని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా 3257 రకాల వైద్య సేవలు అందజేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతి పేషంట్‌కు ఒక క్యూఆర్ కోడ్‌ను ఇచ్చి ఈ పథకం అమలు తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ట్రస్టు ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.



## అధైర్య పడొద్దు

ప్రజా గొంతుక డెస్క్ వరదలతో నష్టపోయిన వారందరినీ ఆదుకుంటాం. ఎవరూ అధైర్య పడొద్దు అండగా నిలుస్తాం' అంటూ సీఎం రేవంత్రెడ్డి భరోసా కల్పించారు. గత నెల 28, 29 తేదీల్లో కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రాంతాలను ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి గురువారం పరిశీలించారు.సీఎం మాట్లాడుతూ.. వరదల సమయంలో ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లడం వల్ల ప్రాణ నష్టం తగ్గిందని తెలిపారు. కామారెడ్డి పట్టణంలో ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలకు జరిగిన నష్టం మరోసారి రాకుండా శాశ్వత పరిష్కారం ఆలోచించాలని ముఖ్యమంత్రి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్కు, సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం 100శాతం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు

## వరద సాయం రూ.16,732 కోట్లివ్వండి



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాలను జాతీయ విపత్తుగా పరిగణించి ప్రత్యేక సాయం అందించాలని కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కోరారుఆగస్టు 25 నుంచి 28వ తేదీ వరకు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయని.. కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో భారీ విధ్వంసం జరిగిందని తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం రూ.5,018 కోట్ల మేర నష్టం జరిగిందని వివరించారు. గతేడాది ఖమ్మంతోపాటు పరిసర జిల్లాల్లో భారీవర్షాల కారణంగా రూ.11,713 కోట్ల మేరకు నష్టం వాటిల్లగా, అప్పుడే దీనికి సంబంధించిన నష్ట అంచనా నివేదికను కేంద్రానికి పంపామని గుర్తుచేశారు. ఈ రెండేళ్లకు కలిపి రూ.16,732 కోట్ల సాయాన్ని తక్షణమే అందించాలని కోరారు.



## జాగృతిలో చీలిక

ప్రజా గొంతుక డెస్క్ జాగృతి నాయకులం ఎప్పుడూ కేసీఆర్ కోసమే పని చేస్తామని అన్నారు రాజీవ్ సాగర్ .. కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్న తాము దానికి కట్టుబడి ఉంటామని వెల్లడించారు. కవిత సామాజిక న్యాయం అని మాట్లాడుతున్నారని, ఆమెకు 2 సార్లు ఎంపీగా, 2 సార్లు ఎమ్మెల్సీగా అవకాశాలు వచ్చాయని, కానీ వారి వెనక ఉన్న వారికి సామాజిక న్యాయం జరిగిందా అని రాజీవ్ సాగర్ ప్రశ్నించారు.

## నాకు ఒక్క రూపాయి ఇచ్చారా...?

ప్రజా గొంతుక డెస్క్ కేంద్రమంత్రి సంజయ్ స్పందిస్తూ "మరి కనీసం ప్రెస్ మీట్ పెట్టి మోదీకి థ్యాంక్స్ అయినా చెప్పారా? ఎందుకు చెప్పలేదు? గత 20 ఏళ్లుగా మీరంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారు. మీలో కొందరు వ్యాపారాల కోసం రాజకీయాలను వాడుకుంటున్నరు. కొందరు రాజకీయ నాయకులై వ్యాపారాలను



పెంచుకుంటరు. వచ్చిన సొమ్ముతో రాజకీయాలు చేస్తారు. మాలోంటోళ్లను ఓడగొట్టాలని చూస్తరు."అని చురకలంటించారు."ఏనాడైనా మీరు నాకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? నేను గెలిచిన తరువాత కూడా మీలో ఒక్కరైనా నా దగ్గరకు వచ్చి కనీసం బొకే అయినా ఇచ్చారా? ఒక్క స్వీటు ముక్క కూడా తిన్పించలేదు కదా. సమాజానికి సేవ చేయాలనే ఆలోచన మాత్రం మీకు రావడం లేదు."అని వ్యాఖ్యానించారు.

## సొరంగం పనులు ఆలస్యం కావొద్దు



ప్రజా గొంతుక డెస్క్ శ్రీశైలం ఎడమ గట్టు సొరంగం (ఎస్ఎల్‌బీసీ) పనులు ఒక్కరోజు కూడా ఆగడానికి వీల్లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 డిసెంబర్ 9 నాటికి పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని స్పష్టంచేశారు

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం5 సెప్టెంబర్2025

# గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికిబహిరంగలేఖ



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 04 సెప్టెంబర్ 2025 విషయం: రైతులకు యూరియా విషయంలో జరుగుతున్న ఇబ్బందుల గురించి.. తెలంగాణ రాష్ట్రంలో నేడు ఎక్కడ చూసినా యూరియా కొరత స్పష్టంగా కనిపిస్తుంది. ప్రభుత్వం ముందు చూపు లేక నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అన్నదాతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా క్యూ లైన్లు, రోడ్లపైన రైతన్నలు దర్శనమిస్తున్నారు.వరంగల్ జిల్లా, నర్సంపేట నియోజకవర్గం లో ఈ సమస్య ఇంకా తీవ్రంగా ఉంది.కాంగ్రెస్ అసమర్ధ విధానాల వల్ల అన్నదాత రోడ్డు పాలు కావలసి వచ్చింది. అన్నం పెట్టే అన్నదాత నేడు అరిగోస పడుతున్నారు. దీనికి ముమ్మాటికీ కారణం ముందు చూపులేని కాంగ్రెస్ ప్రభుత్వమే. యూరియా కేంద్రాల వద్ద హృదయ విధారక దృశ్యాలను నేడు తెలంగాణ సమాజం చూస్తుంది. అర్ధరాత్రి పి ఎ సి ఎస్ సెంటర్ల వద్ద దోమల లో, ఒక యూరియా బస్తా కోసం, నెల రోజులుగా రైతులు పడిగాపులు కాస్తున్న, పరిస్థితి నేడు నెలకొంది. పసిపాప నుంచి పండు ముసలివాళ్ళ వరకు, నేడు క్యూ లైన్ లో నిల్చొవలసిన పరిస్థితి దాపురించింది. ఆనాటి రోజులు తెస్తాను, ఇందిరమ్మ రాజ్యం తెస్తాను అంటూ నిజంగానే ఆనాటి రోజులను తీసుకువచ్చింది మీ కాంగ్రెస్ ప్రభుత్వం. ఇందిరమ్మ రాజ్యమంటే రైతులను అరిగోస పెట్టడమే అని నేడు మరో మారు బుజువయింది.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో గత పది ఏళ్లలో రైతులకు యూరియా కొరత లేకుండా చేశారు. దర్జాగా రైతులు వ్యవసాయం చేశారు. మీ ప్రభుత్వం ఏర్పాటైన అనతి కాలంలోనే రైతుబంధు ఎగవేత, రుణమాఫీ ఎగవేత, బోనస్ మాటలు బోగస్ గా మారాయి. నేడు యూరియా ఇవ్వకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. చాలా చోట్ల రైతులు అస్వస్థతకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారు. దీనికి ప్రధాన కారణం మీ ప్రభుత్వం అనాలోచితంగా వ్యవహరించడం ముందు చూపుతో ఆలోచించకపోవడం.. రైతులు ఇంత ఇబ్బందులు పడుతున్న కనీసం సమీక్షలు నిర్వహించిన పాపాన పోలేదు. నియోజకవర్గాల్లో యూరియా కొరతపై ఇప్పటివరకు ఎలాంటి సమీక్షలు సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవు.. 50 పైచిలుకు సార్లు ఢిల్లీకి చెక్కర్లు కొట్టిన మీరు కనీసం రైతులకు నాలుగు యూరియా బస్తాలు ఇవ్వలేకపోతున్నారు. నేడు రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి చూస్తుంటే తీవ్రమైన బాధ కలుగుతుంది. యూరియా లేక పంటలు ఎర్రబడుతున్నాయి. పంటను కాపాడుకోవడం కోసం రైతులు రోజుల తరబడి యూరియా సెంటర్ల వద్ద పడిగాపులు కాస్తున్నా ఒక్క బస్తా కూడా దొరకక కన్నీరు పెట్టుకుంటున్నారు.వరంగల్ జిల్లాలో ఈ కొరత మరింత ఎక్కువ ఉంది. జిల్లాలో 50 వేల మంది రైతులు రోజు యూరియా కోసం రోడ్డెకుతున్నారు.. నర్సంపేట నియోజక వర్గం లో రోజు 15 వేల మంది రైతులు యూరియా కోసం రోడ్లపైకి వస్తున్నారు.. ఇంత జరుగుతున్న జిల్లా మంత్రుల నుండి కనీస స్పందన లెదు.జిల్లా, నియోజకవర్గ స్థాయి సమీక్ష నిర్వహించలేదు. ఇకనైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యవసాయం యూరియా కొరతపై సమీక్షలు నిర్వహించి జిల్లాకు, నర్సంపేట నియోజకవర్గానికి డిమాండ్ మేర యూరియా అందజేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

ఇట్లు
పెద్ది సుదర్శన్ రెడ్డి
బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే..లినర్సంపేట.

గణనాథుడి పూజ కార్యక్రమం లో చైర్మన్ మువ్వా

## విజయ్ బాబుకు స్వాగతం పలికిన, మాజీ వార్డ్ కౌన్సిలర్స్ :






సత్తుపల్లి సెప్టెంబర్ 4, ప్రజా గొంతుక న్యూస్: మహారాజ్ గణేష్ ఉత్సవ కమిటీ మజీద్ రోడ్ ఆహ్వానం మెరకు గణనాథుడి పూజ కార్యక్రమం లో పాల్గొన్న,టీ జి ఐ డి సి, ఛైర్మెన్ మువ్వా విజయ్ బాబు.సత్తుపల్లి మండలం,టౌన్ మజీద్ రోడ్డునందు 4వ వార్డు మాజీ కౌన్సిలర్ మట్టా ప్రసాద్ , 17వ వార్డు వేములపల్లి మధు కౌన్సిలర్, ఆధ్వర్యంలో, మహారాజ్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆహ్వానం మెరకు గణనాథుడు పూజ కార్యక్రమం లో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించిన ఛైర్మెన్ మువ్వా విజయబాబు.ఈ సందర్భంగా చైర్మన్ విజయబాబు మాట్లాడుతూ, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని, పర్యావరణానికి పరిరక్షణకు మట్టి గణపతిని ప్రతిష్టించాలని, సూచనలు చేశారు. మరియు పాడిపంటలు బాగా పండాలని, స్వామివారి యొక్క ఆశీస్సులు అనుగ్రహం ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీకి పెద్దలకు పిల్లలకు నాయకులకు మహిళలకు గ్రామస్తులకు తదితరులకు వినాయక సమితి, శుభాకాంక్షలు, తెలియజేశారు. మరియు కమిటీ వారు పూర్ణ కుంభం తో, ఛైర్మెన్ మువ్వా విజయబాబుకు, స్వాగతం పలకడం జరిగినది.ఈ కార్యక్రమంలో అలయ కమిటీ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా,అభిమానులు పాల్గొనడం జరిగింది.



## సీఎం రేవంత్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాగొంతుక(మెదక్ ప్రతినిధి ఆగస్టు 4 ) గురువారం రోజు భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్పల్లి చంద్రం ఆదేశ అనుసారం మెదక్ సంఘ సభ్యులు కలిసి మెదక్ పట్టణ కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి , గనుల కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి , లేబర్ కమిషనర్ గంగాధర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా డిమాండ్లను మన్నించి ఒప్పుకొని ప్రమాద బీమా రెండింతలు పెంచి నందుకుగాను , సాధారణ మరణం , ప్రమాద బీమా , పాక్షిక అంగవైకల్యానికి భీమా పెంచినందుకు మేము సంఘం తరపున వారికి పాలభిషేకం చేసి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు మన్నె కిషన్ మరియు మెదక్ పట్టణ అధ్యక్షులు నాయి కోటి శేఖర్, మెదక్ పట్టణ కార్మిక నాయకులు మన్నెరాందేవ్, మేకల కృష్ణ యాదవ్, ఆకారం యాదగిరి, మెరుగుపెంటయ్య, నగరం నరసింహులు,సుంకరి లింగం, ఆకుల కిషన్,ఈర్ల లక్ష్మీనారాయణ, అవార్ రమేష్,సిహెచ్ గుండయ్య, సిహెచ్ పోచయ్య, కుమ్మరి యాదగిరి,అల్లం సత్యనారాయణ,పిట్ల నాగరాజు,మిల్లర్ రాజు, మరియు తదితరులు పాల్గొన్నారు.





## తాటికుంట రిజర్వాయర్ లో గల్లంతైన భార్యభర్తల మృతదేహాలు లభ్యం

ప్రజా గొంతుక ప్రతినిధి (మల్దకల్) మల్దకల్ మండలం తాటికుంట గ్రామ రిజర్వాయర్ లో చేపల వేటకు వెళ్లి గల్లంతయిన భార్య భర్తలు దుబ్బోన్ భాయి రాముడు (35) సంధ్య (30) మృత దేహాలు లభ్యం.నేడు చేపల వేటకు వెళ్లిన వారికి మృత దేహాలు కనిపించడంతో అధికారులకు సమాచారం అందజేసి ఒడ్డుకు తీసుకొచ్చిన మత్స్యకారులు.

## గడప గడపకు సిపిఎం బృందం.సర్వే మల్లూరు చంద్రశేఖర్






: సత్తుపల్లి సెప్టెంబర్ 4, ప్రజా గొంతుక న్యూస్: వేంసూరు లో ఇంటింటికి సీపీఎం.పలు సమస్యలను గుర్తించినారు. ఖమ్మంజిల్లా వేంసూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ దళితవాడ లో,ఇంటింటికి సీపీఎం సర్వే ను సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీల అమలు తీరుపై ఆరా తీశారు.సీసీ రోడ్లు లేక సైడ్ డ్రైన్ లు లేక పిచ్చి మొక్కలు పెరిగి అనారోగ్యాల పాలవుతున్నామని ప్రజలు సీపీఎం బృందం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.బ్లీచింగ్, దోమలమందు పిచికారి చేయించాలని,తమ కాలనీ కు వచ్చే ప్రధాన వీధి ప్రారంభంలో,చర్చి వెనుక, సీసీ రోడ్డు హై లెవల్ గా నిర్మించాల్సి%శీ%ది.పోయి లో లెవెల్ గా నిర్మించడం చేత వర్షపు నీరు నిలిచి దోమలు విహారం చేస్తున్నాయని,అంతే కాకుండా విజయవాడ వెళ్ళే రహదారిలో పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో రోడ్డుపై చెరువును తలపించే పద్ధతిలో నీరు నిలిచి ప్రయాణికులకు,పాదచారులకు ఇబ్బందిగా ఉందని,వీధి కుక్కలను సంరక్షించే కేంద్రాలకు తరలించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.శానిటేషన్ సమస్యలు అడిగితే పంచాయతీలో నిధులు లేమితో చేయలేక పోతున్నామని కార్యదర్శి చెబుతున్నారని తెలిపారు.అంగన్వాడీ కేంద్రానికి ఐదేళ్ల లోపు పసిబిడ్డలు,గర్భిణి స్త్రీలు వస్తుంటారని అట్టి కేంద్రం చుట్టూ కమ్యూనిటీ భవనం చుట్టూ పిచ్చి మొక్కలు మురుగు నీరు ప్రవహిస్తున్న దుస్థితి ఉందని విష జ్వరాలు సోకే ప్రమాదం ఉందని ఐసీడీఎస్ లబ్ధిదారులు తెలిపారు.మా గోడు పాలకులకు పట్టడం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో: సీపీఎం మండల కమిటి సభ్యులు మోరంపూడి వెంకటేశ్వరరావు,శాఖ సభ్యులు బూరుగు శ్రీదేవి,రాణీ రుద్రమ్మదేవి, వ్యవసాయ కార్మికులు పొన్నంపల్లి ప్రసాద్,మూడుదొడ్ల సరోజిని,భూషణం,విమలమ్మ,నిర్మల,ఝాన్సీ,దేజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## షైన్ హై స్కూల్ లో ఘనంగా సోచ్ సంస్థ వారి ఇన్స్పిరేషనల్ ప్రోగ్రాం







ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ స్థానిక షైన్ హై స్కూల్ లో సోచ్ సంస్థ వారి ఇన్స్పిరేషనల్ ప్రోగ్రాం ని షైన్ స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ జీవితంలో ఏదైనా సాధించాలంటే మనషులలో లోపం అడ్డురాదని దృఢ సంకల్పం పట్టుదల ఉంటే సాధించవచ్చని అది సోచ్ సంస్థ వారు నిరూపించారని అన్నారు.సోచ్ సంస్థ లో వున్న వాళ్ళు అంధులు అయినప్పటికి ఆ ఒక్క కారణం వారిని జీవితంలో ఆపలేదని ఆ అందత్వాన్ని ఆదిగమించి ముందుకు వెళు న్నారని అన్నారు.ఈ కార్యక్రమాన్ని తమ స్కూల్ లో నిర్వహించినందుకు సోచ్ సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## లిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గణేశ పూజ, అన్నదాన కార్యక్రమం

"భక్తుల ఆశీర్వాదాలే నిజమైన సంపద" %-% డాక్టర్ రామ్ రాజ్శంషాబాద్, సెప్టెంబర్ 4 (ప్రజా గొంతుక):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల 8వ రోజున విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా డాక్టర్ రామ్ రాజ్ మాట్లాడుతూ "నవరాత్రులను భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. లోకాలలో అన్నదానం మిన్న. భోజనం చేసిన భక్తుల దీవెనలే నిజమైన సంపద. ఆ ఆశీర్వాదాలే మనకు శాంతి, సంతోషాన్ని ఇస్తాయి" అని పేర్కొన్నారు.అలాగే లిమ్స్ హాస్పిటల్ వైద్య సేవలతో పాటు భక్తిపరమైన కార్యక్రమాలు, దానధర్మాలలోనూ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన తెలిపారు. "సమాజానికి ఉపయోగపడే ప్రతి కార్యక్రమంలో మేము భాగస్వాములమవుతాం" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నిషిత్ రెడ్డి, డాక్టర్ శ్వేత, డాక్టర్ అనురాధ, డాక్టర్ సాయి, డాక్టర్ ప్రవీణ్, అనిల్, హాస్పిటల్ సిబ్బంది, ప్రాంతీయ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## అంగనవాడి సెంటర్ లో, పిల్లల ఆరోగ్య విషయాలు తెలుసుకున్న చైర్మన్ మువ్వా విజయ్ బాబు :







సత్తుపల్లి సెప్టెంబర్4, ప్రజా గొంతుక న్యూస్ :అంగన్వాడి సెంటర్ కు వెళ్లి పిల్లలతో, సరదాగా ముచ్చటించిన చైర్మన్ మువ్వా.సత్తుపల్లి టౌన్, పట్టణం లో 4వ వార్డు నందు ఉన్నటువంటి అంగన్వాడి సెంటర్ కు వెళ్లి పిల్లలతో, సరదాగా ముచ్చటించి, పిల్లలకు ఇస్తున్నటువంటి పోషకాహార విషయాల గురించి అంగన్వాడి టీచర్ తో మాట్లాడిన చైర్మన్ మువ్వా విజయబాబు.ఈ కార్యక్రమంలో 4వ వార్డు మాజీ కౌన్సిలర్ మట్టా ప్రసాద్, 17వ వార్డు వేములపల్లి మధు కౌన్సిలర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా, అభిమానులు పాల్గొనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## పెనుబల్లి మండలం లో, గణేష్ నవరాత్రులు పూజా
# అన్నప్రాసద కార్యక్రమం లో పాల్గొన్న





సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ సందర్భంగా,డాక్టర్: దయానంద్ రాగమయి, మాట్లాడుతూ, ప్రజలంతా, భక్తి భావం, పెంపొందించుకోవాలని పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి ఉంచాలని, స్వామి వారి యొక్క ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని,పాడి పంటల సమృద్ధిగా పండాలని తెలియజేశారు.పెనుబల్లి మండలం లో ముత్తగూడెం గ్రామం, కుప్పెనకుంట్ల గ్రామం, కారాయి గూడెం గ్రామం, కొత్త కారాయి గూడెం గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు తో కలిసి గణేష్ నవరాత్రులు పూజా కార్యక్రమం లో మరియు అన్నప్రాసద కార్యక్రమం లో పాల్గొన్న. డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు,పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గణేష్ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో నూతన అధ్యక్షులు ఎన్నిక - సిద్దెన రమేష్.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 04 సెప్టెంబర్ 2025. దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు , చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాల్లో నూతన కమిటీ ని ఎన్నుకున్నట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ అన్నారు.చెన్నారావుపేట మండలం లింగపురం, కొనాపురం గ్రామాల్లో నూతన గ్రామ కమిటీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. లింగాపురం, కొనాపురం గ్రామాల్లో నూతన కమిటీల నియామకల్లో భాగంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. లింగపురం ,కొనాపురం గ్రామాల అధ్యక్షులుగా మచ్చిక కుమారస్వామి ,కల్లెపు రాజశేఖర్, కొనాపురం గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉప్పుల యూగేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ కాంగ్రెస్ నాయకులు మా పై నమ్మకంతో అధ్యక్షులు గా అవకాశాన్ని ఇచ్చిన గ్రామ కాంగ్రెస్ నాయకులకి, కార్యకర్తలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామం నుండి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ,జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ ,మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్ ,మల్లారెడ్డీ మండల కార్యదర్శి లు భూక్య మోహన్ నాయక్, చెవ్వ వెంకన్న ,మాజీ ఎంపీటీసీ రమ బాయ్, మైబు సింగ్ రాథోడ్ ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ ,మాజీ ఉప సర్పంచ్ నర్సింహ రావులు , కుండే కుమారస్వామి ,పురం మల్లయ్య ,లింగ చారి, సంపత్ ,కుండే రవి కల్లెపు రవి, కల్లెపు హరికృష్ణ ,గుండె రవి, కల్లెపు రవి , సంపత్, గడ్డం లింగమూర్తి, ఎడ్ల కోమాల్ రెడ్డి , ఇందూర్ కొమురయ్య, పైసా కొమ్మాల్ ,వెల్దె సదానందం ,బుర్రి అశోక్ యూత్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శిమైదం రాకేష్ ,ఉప్పుల యుగేందర్ , తాండ్ర సుకుమార్ ,ఈర నవీన్ ,పోచంపల్లి మహేష్ ,ప్రభాకర్, పైసా కొమ్ములు, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు..



# చెరువులో మునిగి ప్రాణాలు కోల్పోయిన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

దుండిగల్ సెప్టెంబర్ 04 ( ప్రజా గొంతుక )ప్రమాదవషాత్తు ఆటో తో పాటు చెరువులో పడి మృతిచెందిన దుండిగల్ గ్రామస్తులు వారికుటుంబానికి గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్టసమయంలో వారి కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని భరోసాను ఇచ్చి యాభైవేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....గణేష్ నిమజ్జన ఉత్సవం సందర్భంగా ఇలా తండ్రి-కొడుకులు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని, మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను” అన్నారు.గత ఆదివారం రాత్రి జరిగిన ఈ దుర్ఘటనలో దుండిగల్ గ్రామం, శ్రీనివాస కాలనీకి చెందిన డొక్కా శ్రీనివాస్, ఆయన కుమారుడు డొక్కా జాన్ వెస్లీ ఆటోతో చెరువులో పడిపోయి మృతిచెందారు.ఎమ్మెల్యే తో పాటు మాజీ కౌన్సిల్లోర్లు జక్కుల కృష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, ఆనంద్, పాక్స్ వైస్ చైర్మన్ నలుతురి కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, జగన్ నాయక్, వీరాస్వామి, నర్సింగ్ గౌడ్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మెన్ మన్నే రాజు, శ్రీకాంత్, విష్ణు యాదవ్ కుటుంబ సభ్యులు తదితరులు వున్నారు.

# మండలంలో పలు వినాయకులను దర్శించుకున్న కటారి చంద్రశేఖర్ రావు



గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 4 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండల కేంద్రంలో పలు వినాయకులను దర్శించుకున్న కటారి శేఖర్ రావు బాలఒద్దిరాజు యూత్ సభ్యుల విఘ్నేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఒడ్డె ఓబన్న సేవ సంఘం సభ్యుల విఘ్నేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఇగ్నైట్ యూత్ సభ్యుల విఘ్నేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆదర్శ యువసేన యూత్ సభ్యులవిఘ్నేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ముదిరాజ్ సంఘం సభ్యుల విఘ్నేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ, మాజీ గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావుఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కిష్టంపేట రమేష్ రెడ్డి. నల్ల నర్సింహా రెడ్డి. కాంగ్రెస్ కార్యకర్తలు మజ్జురి నవీన్. ఎం ఆర్ పి ఎస్ టౌన్ అధ్యక్షులు బాలే తిరుపతి. తదితరులు పాల్గొన్నారు



# రేపు రేషన్ దుకాణాలు బంద్.

తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం పిలుపు:సత్తుపల్లి సెప్టెంబర్ 4, ప్రజా గొంతుక న్యూస్: తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఈ నెల 5న రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ దుకాణాల బంద్‌కు పిలుపునిచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, సమస్యలను పరిష్కరించాలని డీలర్లు డిమాం డ్ చేశారు. జరిగిన సమావేశంలో,సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేశ్ బాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ తమకు నెలకు రూ.5వేల కనీస గౌరవ వేతనం ఇస్తామని, కమీషన్ పెంచుతామని హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు గడిచినా తమను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు పంపిణీ చేసిన కేంద్ర ప్రభుత్వ బియ్యం కమీషన్ బకాయిలతో పాటు పదేళ్లుగా పేరుకుపోయిన పాత బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని కోరారు. రేషన్ డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు, దుకాణాల అద్దె, బియ్యం దిగుమతి చార్జీలనూ ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు.

## 2003 నాటి పిఆర్సి అమలు చేయాలని
# వెంకటాపురం వాజేడు పేరూరు విశ్రాంతి ఉద్యోగుల డిమాండ్.

వెంకటాపురం సెప్టెంబర్ 4 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథిగృహంలో గురువారం జరిగిన సమావేశంలో ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం వెంకటాపురం యూనిట్ 2023 నాటి పిఆర్సి అమలు చేయాలని, అన్ని వైద్యశాలల్లో ఆరోగ్య సేవలు కల్పించాలని, పెండింగ్లో ఉన్న అన్ని డిమాండ్లను ఆమోదించాలని ప్రభుత్వాన్ని కోరింది. సమావేశానికి యూనిట్ అధ్యక్షులు కాల్వ సుందర్రావు అధ్యక్షత వహించగా, జిల్లా అధ్యక్షులు జి. సారయ్య, ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి, రిటైర్డ్ వాజేడు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ తిరుపతి రెడ్డి తదితరులు హాజరయ్యారు. విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు సంఘం కృషి చేస్తోందని నాయకులు తెలిపారు. అనంతరం ఆదాయం, వ్యయాలు సమీక్షించి ఆమోదిం చడంతో పాటు 2025-2028 సంవత్సరాలకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాల్వ సుందర్రావు అధ్యక్షుడిగా, కే.ఎల్.ఎన్. ఆచార్యులు కార్యదర్శిగా, జాపతి వెంకన్న కోశాధికారిగా ఎన్నికైయ్యారు. ఎన్నికైన కొత్త కమిటీని ఘనంగా సన్మానించినట్లు సంఘం ప్రకటనలో తెలిపింది. సమావేశానికి వంద మందికి పైగా విశ్రాంతి ఉద్యోగులు హాజరయ్యారు.







## చండీశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏకదంతుడి
# సన్నిధిలో మహా అన్న ప్రసాదం.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:04:: మద్దూరు న్యూస్::గణనాయకుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, గాగిల్లాపుర్ గ్రామంలో 8వ రోజు బుధవారం నాడు, చండీశ్వర యూత్ సమక్షంలో గజాననుని సన్నిధిలో మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సన్నిధిలో అర్చకులు ఆగచారి, లంబోదరుడికి కుంకుమపూజ ప్రత్యేక పూజలు నిర్వహించి, విచ్చేసిన భక్తులకు ఆశీర్వాదాలను అందజేశారు. తదనంతరం మండపం వద్ద కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం ప్రారంబించారు. భక్తులు, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిదులు, పలు పార్టీ నాయకులు అధిక సంఖ్యలో విచ్చేసి, అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చండిశ్వర యూత్ కమిటీ సభ్యులు నంగి పరమేష్ , బోడపట్ల మహేష్, గౌండ్ల సాయి, మేక శేఖర్, చెవిటి రమేష్, మేక రవి, నంగి వంశీ, మేక కృష్ణమూర్తి , బోడపట్ల శ్రీకాంత్, బోడపట్ల స్వామి,బాబు,కమలాకర్,స్వామి,మేక శ్రీశైలం, మరియు కుర్మ కుల సంఘ పెద్దలు, బిజెపి నాయకులు బొంగోని సురేష్ గౌడ్, మోకు ఉదయ్ రెడ్డి, మేక గోపాల్, మేక సుధర్మ, కనకయ్య, పైస బాలకృష్ణ, ప్రజా ప్రతినిదులు, పార్టీ నాయకులు, మహిళలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా బలరామ జయంతి వేడుకలు..



ప్రజా గొంతుక//హత్నూర సెప్టెంబర్04//సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం చిక్ మద్దూర్ గ్రామంలో భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో గురువారం బల రామ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బల రాముని చిత్ర పటానికి పూలమాలలువేసి నివాళు లు అర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ కిసాన్ సంగ్ రుణ మాఫీ, పంటకు మద్దతు, అధిక ధరలు, విద్యుత్ సమస్యలు ఇంకా,అనేక అంశాలపై రైతుల పక్షాన నిలబడి పోరాడిన సంస్థ అని వారు కొనియాడారు. రైతుల పక్షాన రైతుల శ్రేయస్సు కోసం భారతీయ కిసాన్ సంగ్ ఎప్పుడు ముందుండి పోరాడుతుందన్నారు.అకాల వర్షాల వల్ల నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కాగ మొన్న సీఎం కామారెడ్డి పర్యటనలో బాగంగా భారతీయ కిసాన్ సంగ్ అధ్యక్షుడిని అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ కొంత సేపు నిరసన వ్యక్తం చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంగ్ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరన్నగారి మాధవ రెడ్డి, గౌడి చర్ల శ్రీశైలం,పోలీస్ వీరారెడ్డి,సురేష్,నర్సింలు,శ్రీనివాస్ రెడ్డి,బాగా రెడ్డి,పోషెట్టి,పుట్టి శ్రీశైలం, యాదుల ,అశోక్,నారాయణ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,మల్లేశం,నాగిరెడ్డి,చంద్రయ,శ్రీనివాస్,

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం5 సెప్టెంబర్2025

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడికి తరలి రండి.తోటమల్ల

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు, మాలలకు, దాని అనుబంధ కులాలకు తీవ్ర అన్యాయం చేస్తున్న రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలని, జీవో 99 ని వెంటనే రద్దు చేసి, రోస్టర్ పాయింట్ 22 నుండి 16 కి తగ్గించాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మాలలకు తీవ్ర అన్యాయం చేస్తున్న రోస్టర్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు, 99 జీవో ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రాలలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను ముట్టడించాలని కోరుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల నేపథ్యంలో జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ పిలుపుమేరకు ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో గురువారం జాతీయ మాల మహానాడు పట్టణ అధ్యక్షులు వేమూరి సాల్మన్ రాజు అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ,రోస్టర్ విధానంతో మాల దాని అనుబంధ కులాల విద్యార్థులకు విద్యా, ఉద్యోగ సీట్లలో తీవ్ర అన్యాయం జరుగుతుందని,మాల విద్యార్థుల భవిష్యత్ అంధకారంగా మారిందని,మాలల ఉనికికి ప్రమాదంగా మారిన జీవో నెంబర్ 99 ని ప్రభుత్వం వెంటనే సవరించాలని, రోస్టర్ పాయింట్ 22 నుండి 16 కి తగ్గించేలా జీవో ని సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ, జీవో నెంబర్ 99 పాపం రాష్ట్రంలోనే 119 మంది ఎమ్మెల్యేల దేనని అందుకే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపుమేరకు ఈనెల 8న అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడి జరగనున్నదని, దానిలో భాగంగా జిల్లాలో ఐదు నియోజకవర్గ కేంద్రాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడి జరగనున్నదని,ఈ కార్యక్రమానికి మాల సోదరులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు ఇల్లందు పట్టణ కమిటీ కార్యదర్శి అబ్బూరి సునీల్ కుమార్, నాయకులు పీజే సుందరం, మల్లిపెద్ది కమలాకర్,చెన్నుమల్ల రామకృష్ణ, మేడిపల్లి బాబురావు, గుడిపల్లి శ్రీనివాస్,కర్లపూడి సుందర్ పాల్, బియ్యని ప్రభుదాస్, రాసమల్ల నరసయ్య,ఉండేటి దేవరాజ్, సోమందుల దాస్ తదితరులు పాల్గొన్నారు













# హిందూ స్వరాజ్ యూత్

## ఆధ్వర్యంలో ఘనంగా గణపతి పూజలు

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 4 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండల కేంద్రంలో హిందూ స్వరాజ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. శుక్రవారం సరస్వతి పూజ శనివారం గోమాత పూజ ఆదివారం అన్న ప్రసరణ కార్యక్రమం సోమవారం దీపాలంకరణ గురువారం కుంకుమ పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిల్లలు. పెద్దలు. మరియు మహిళలు. నాయకులు. మరియు హిందూ స్వరాజ్ యూత్ సభ్యులు బత్తిని రమేష్. ఆవుల చందు.వేల్పుల మహిపాల్.కాల్వ మధు.మెండే మధు. కాల్వ శ్రీకాంత్.అమరగుండ స్వామి. ఎనగందుల గణేష్. రాకేష్.అనిల్. శీను.శ్రావణ్.రాజకుమార్. జగన్. కుమార్. మరియు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# యురియా కోసం రైతుల ధర్నా

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 4 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండల వ్యాప్తంగా యూరియా కోసం అన్నదాతల అవస్థలు మండలం లోని రైతులు వేసిన పంటకు సరైన సమయం లో యూరియా అందకపోవటంతో తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ యూరియా సమస్య తీరుస్తామంటూ పేర్కొన్నప్పటికి. రోజు రోజు కి యూరియా అంధకా రైతులు తెల్లవారుజామున వచ్చి యూరియా సరఫరా కేంద్రం వద్ద బారులు తీరి నిలబడటం. అలిసి పోయి క్యూ లైన్ లో చెప్పులు పెట్టె దుస్థితి ఏర్పడింది అంతే గాక కొంత మంది క్యూ లైన్ లో సృహ కోల్పోతున్నారు గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ లో రైతుల గోడు. పట్టించుకోని అధికారులు ఎన్ని ప్రభుత్వాలు మారిన రైతులకు ఇబ్బందులు తప్పవు. పండించిన పంటకు గిట్టుబాటు ధర ఉండదు కష్టపడి పంట పండించినా సరైన సమయనికి విక్రయించక వర్షంలో ధాన్యం తడవడం తడిసిన పంటకు ధర వస్తుందో రాదో అనేభయం. కష్ట పడే రైతుకు ప్రభుత్వం ఇచ్చే బహుమానాలు ఇవేనా అని రైతులు వాపోతున్నారు.ఇప్పటి అయినా అధికారులు స్పందించి రైతుల నమస్యలు తీర్చాలి అంటూ డిమాండ్ చేస్తున్నారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి,సిపిఎం డిమాండ్:జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి.పాండు:



సత్తుపల్లి సెప్టెంబర్ 4,ప్రజా గొంతుక న్యూస్ :రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారులకు,ఇవ్వాలి సిపిఎం డిమాండ్ : జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి.పాండు: రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారులకు రుణాలు ఇవ్వాలి.అర్హులైన లబ్ధిదారులకు, సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు, సర్వేశ్వరరావు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి. సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హమాలి శాఖ 2 సమావేశం నిర్వహించిన గుదే రాము అధ్యక్షతన జరిగినది ఈ సమావేశం సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన లబ్ధిదారులకు రాజకీయాలకు అతీతంగా ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఇందిరమ్మ ఇల్లు పథకం అసలైన లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా ఇద్ల విషయంలో ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు లోబడకుండా అధికారులు సంబంధిత లబ్ధిదారులకు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ కు ఇప్పటికే దరఖాస్తులు తీసుకునే ప్రక్రియ పూర్తి అయిన నేపథ్యంలో లబ్ధిదారులను గుర్తించి తక్షణమే వారికి రుణ సౌకర్యం అందే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని అన్నారు అంతేకాకుండాకాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిందన్నారు ఆరుగారెంటీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 ఇస్తామని ?2000 రూపాయలు పెన్షన్ను 4000 ఇస్తామని అన్నారు అంతే కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ రైతుబంధు ఇస్తామని వ్యవసాయ కూలీలకు ప్రతి సంవత్సరం వ్యవసాయ కూలీలకు 12000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు వీటిని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నెరవేర్చని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో గుదే రాము, కోటయ్య, అర్జున్ రావు,వెంకటేశ్వరావు, శివ, ప్రసాద్, మారేశ్వరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పార్థివదేహాలను సందర్శించిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు ప్రజా గొంతుక ప్రతినిధి (మల్దకల్)ఈరోజు గద్వాల పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు మార్చురీ లో మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన రాముడు,సంధ్య తాటికుంట లిరిజర్వాయర్లో చేపల వేటకు వెళ్లి,ప్రమాదవశాత్తు మృతి చెందారు.గద్వాల్ హాస్పిటల్ మార్చురిలో ఉన్న విషయం తెలుసుకుని, వారి భౌతిక కాయాలను సందర్శించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.అదే విధంగా,బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి అని అధికారులను కోరారు.వీరి వెంట,బీచుపల్లి,వైండింగ్ రాములు,డీ.శేఖర్ నాయుడు,శ్రీ రాములు,బోరెడ్డి,రాముడు,రజినిబాబు,అలీ,చిన్న,పి.ఈరన్న,మరియు తదితరులు ఉన్నారు.



# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నిజాంపేట్ సెప్టెంబర్ 04 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి రాజీవ్ గాంధీనగర్ లోని లయన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయక మండపం వద్ద మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నదాన కార్యక్రమంలో పాల్గోని భక్తులకు వడ్డించారు.అనంతరం విగ్నేశ్వరుడికి నవరాత్రులు భక్తి, శ్రద్ధాలతో పూజలు అందించి స్వామివారి ఆశీస్సులు పొందినరాని కొనియాడారు.గణనాథుడి శోభయాత్ర కార్యక్రమంలో యువతి,యువకులు,భక్తులు,ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, సన్నీ, విజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎర్రోళ్ల విష్ణు, ప్రవీణ్, కేశవ్, ఎర్రోళ్ల శివ, హరీష్, నాని, నాగేష్, గౌతం ప్రసాద్, వీరేశ్, కావలి సాయికిరణ్, దయానంద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# మండల టి ఎల్ ఎమ్ మేళాలో పెద్దొడ్డీ ప్రాథమిక పాఠశాలకు మొదటి బహుమతి

ప్రజా గొంతుక ప్రతినిధి (మల్దకల్)సెప్టెంబర్ 4:మల్దకల్ మండల టి ఎల్ ఎమ్ మేళా తేది 03.09.2025 నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ లో 5 థీమ్స్ లలో నిర్వహించబడింది. దాదాపుగా 147 టి ఎల్ ఎం లు ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథి గా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ గారు రావడం జరిగింది. పది టి ఎల్ ఎం లను జ్యూరీ కమిటీ ఎన్నిక చేసి జిల్లాకు పంపడం జరిగింది.ఇందులో పెద్దొడ్డీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నాగరాజు చేసిన టీచింగ్ లార్నింగ్ మెటీరియల్ కు మొదటి బహుమతి వచ్చింది. ఉదయం విజేతలకు మెమోంటోస్ మరియు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది.పాఠశాల హెడ్మాస్టర్ వెంకటయ్య ,చక్రధర్ సార్ ,విద్యార్థులు అభినందనలు తెలపారు.ఇట్టి కార్యక్రమంలో గౌరవ ఎం.ఈ.ఓ సురేష్ గారు,జి హెచ్ ఎం నరేష్ , పాఠశాల హెడ్మాస్టర్ వెంకటయ్య గారు, వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు ,పెద్దొడ్డీ పాఠశాల విద్యార్థులు రాజశేఖర్, మధు ప్రియ, గణేష్ పాల్గొన్నారు.



# పర్యావరణ రక్షక్ సేవ పురస్కారాలు

జగిత్యాల నియోజకవర్గం ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రజా చైతన్య వేదిక అధ్వర్యంలో నిర్వహించనున్న జగిత్యాల జిల్లా రాయికల్ మండల స్థాయి పర్యావరణ రాక్షక్ సేవ అవార్డులు అందజెయ్యనున్నాము అందుగాను రాయికల్ మండల వ్యాప్తంగా మట్టి గణపతి విగ్రహాలు ప్రతిష్టించిన యువజన కుల సంఘాలను పర్యవరణ్ రక్షక్ సేవా అవార్డులు అందజేయనున్నట్లు మరియు వివిధ ప్రకృతి రక్షణ ,ప్లాస్టిక్ నివారణ కు కృషి చేస్తున్న సామజిక సేవకులను కూడ ఇట్టి అవార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు అని వివరాలను వాట్స్ అప్ ద్వార 9849909634 నెంబర్ కు పంపించగలరుభవదీయజిచింతకుంట సాయికుమార్ప్రజా చైతన్య వేదిక

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఎమ్మెల్సీ కార్యాలయంలో వినాయక నిమజ్జన ఉత్సవాలు



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 04 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణపతి నిమజ్జన కార్యక్రమానికి గురువారం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాని ఎమ్మెల్సీ, ఏమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ మునిసిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, తాజా మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్,బిజెపి కార్యకర్తలు



నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గారి సమక్షంలో, మెదక్ జిల్లా. శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా గారి ఆధ్వర్యంలో శివంపేట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన మూడవ వాడు తాజా మాజీ వార్డు మెంబర్ ముద్ద గళ్ళ జ్యోతి బాలు ముదిరాజ్, ఎంపటి శంకరయ్య, ఎంపటి ప్రవీణ్ , భాజపా పార్టీ కార్యకర్త బొట్టు నవీన్ కుమార్ లు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గారి ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు.




# తల్లిదండ్రుల తర్వాత గురువులదే గొప్ప స్థానం

-ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరికుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 04 ( ప్రజా గొంతుక )నేటి బాలలను రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే అత్యున్నతమైన స్థానం గురు స్థానమని, అలాంటి గురు స్థానంలో ఉన్నటువంటి గురువులు విలువలతో కూడిన విద్యను, సంస్కారంతో కూడిన చదువును అందించడానికి కృషి చేయాలని తల్లి తండ్రి తర్వాత గురువులకే గొప్ప స్థానం ఉందని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి తెలిపారు. గురువారం గాజులరామారం లోని ఉషోదయ కాలనిలో గల ట్రస్మా కుత్బుల్లాపూర్ కార్యాలయంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి, గౌరవ అతిథులుగా కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారి జెమిని కుమారి , ట్రస్మా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కోశాధికారి పరశు రాం పాల్గొని దాదాపు 112 పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ.. నేటి బాలలను రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే అత్యున్నతమైన స్థానం గురు స్థానం. అలాంటి గురు స్థానంలో ఉన్నటువంటి గురువులు విలువలతో కూడిన విద్యను, సంస్కారంతో కూడిన చదువును అందించడానికి కృషి చేయాలని తల్లి తండ్రి తర్వాత గురువులకే గొప్ప స్థానం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షుడు కె శ్రీనివాస చారి, మండల ప్రధాన కార్యదర్శులు గుజ్జుల తిరుపతిరెడ్డి, కొండేటి నర్సిరెడ్డి ,కోశాధికారి కట్టే శ్రీకాంత్, గండిమైసమ్మ అధ్యక్షులు బి ప్రవీణ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి అంబ దాస్, కోశాధికారి సంజయ్ మరియు బాచుపల్లి మండల అధ్యక్షులు ఆదినారాయణ రాష్ట్ర బాధ్యులు వనజ అశోక్, డేనియల్, బాలరాజు , రాజు ,ఈశ్వర్ రెడ్డి, జిల్లా బాధ్యులు షబానా అఫ్రోజ్,ఉపాధ్యక్షులు ఛాయాదేవి, పవన్ కుమార్, మేరీ రేణుక, పర్వీన్ సుల్తానా, శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలు సుబ్బారెడ్డి, బల్వంత్ కుమార్, అరుంధతి, శకుంతల, సాయికుమార్ రవి రాజు , కామేశ్వరి వివిధ పాఠశాల కరస్పాండెంట్లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మధిర ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర రిజిస్టర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల కేంద్రంలోని శ్రీనిధి డిగ్రీ కళాశాలలో ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక సమావేశం జరిగింది.ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులుగా మక్కెన నాగేశ్వరరావు (హెచ్ఎంటీవీ) గౌరవ సలహాదారులుగా అట్లూరి సాంబిరెడ్డి (సాక్షి) మిరియాల శ్రీనివాసరావు (ఎన్ టివి) కొంగర మురళి (ఆంధ్రజ్యోతి)దనిశెట్టి శ్రీనివాసరావు (వెలుగు) సాదు విజయ్( డయిల్ న్యూస్ ఎడిటర్) కిలార్ కిషోర్ (టీవీ9)రావిరాల శశి కుమార్ (ఆంధ్రప్రభ) ముప్వ మురళి (ఆంధ్రజ్యోతి) ఎన్నికయ్యారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పాగి బాలస్వామి (ఆంధ్రప్రభ) ప్రధాన కార్యదర్శిగా చేకూరి వినోద్ (సాక్షి టీవీ)కోశాధికారిగా పల్లపోతు ప్రసాద్ (ఉదయం) ఉపాధ్యక్షులు గూగులోత్ మురళి (10టీవీ)రావూరి కృష్ణ ప్రసాద్ (విజన్ ఆంధ్ర) కర్లపూడి వాసు (99 టీవీ) సుంకర సీతారాములు (సూర్య) సర్వనేని అనిల్ (టీవీ5)సహాయ కార్యదర్శిలుగా బిక్కి లక్ష్మణ్ (స్వతంత్ర టీవీ),తెల్లాల రాజు (టీ న్యూస్) కంచపోగు గణేష్ (ఏబీఎన్) వేములకొండ రాము (మెట్రో) దుబాసి రాజేష్ (జర్నలిస్ట్ టీవీ) ప్రచార కార్యదర్శులుగా చల్లా శ్రీనివాసరెడ్డి (ఉషోదయం) తలారి రమేష్ (నిఘా)పబ్బతి జగదీష్ (మన తెలంగాణ రూరల్) పసుపులేటి శ్రీనివాసరావు (ప్రజాపాలన)కటికల శ్యామ్ (ప్రజా దర్బార్) వేముల నవీన్ (తెలుగు ప్రభ)కె. కిషోర్ (బిగ్ టీవీ) ఎన్నికయ్యారు కార్యవర్గ సభ్యులుగా యరమల శ్రీనివాస్ రెడ్డి (ప్రజా ధ్వని జిల్లా స్టాఫ్ రిపోర్టర్) దేవిశెట్టి కృష్ణ (సూర్య రూరల్) కొంగల విజయ్ (వీవీ9) కోటరాకేష్ (డయిల్ న్యూస్) వివిధ పత్రికలు ఛానల్స్ కు చెందిన జర్నలిస్టులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




# ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన సిటీ స్కాన్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

ప్రజా గొంతుకు న్యూస్ నర్సంపేట నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రి మెడికల్ కాలేజీలో నూతన సిటీ స్కాన్ సెంటర్ ను ప్రారంభించారు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాధవ రెడ్డి మాట్లాడుతూ సిటీ స్కాన్ సేవలను నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు మన రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం అందిస్తుంది అన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందిస్తున్నారు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి గారు ఆర్డీవో ఉమారాణి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మోహన్ దాస్ కిషన్ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ప్రభుత్వ డాక్టర్లు ఆసుపత్రి సిబ్బంది నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇంటి పథకం పేదల సామజిక గౌరవానికి ప్రతిభింబం



సంక్షేమపథకాలు పంపిణి, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు కొత్తగూడెం సెప్టెంబర్ 4 ప్రజా దర్బార్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం పేద వర్గాల సామాజిక గౌరవానికి ప్రతీకగా నిలుస్తోందని, పేదల సొంతింటి కల నెరవేరడంలో ఈ పథకం కీలకపాత్ర పోషిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను పెంచుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సుజాతనగర్ మండలంలో సుజాతనగర్, సింగభూపాలెం, గరీబీపేట, లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గురువారం సుజాతనగర్ రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో మంజూరిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదనే దృఢ సంకల్పంతో అక్రమాలకూ తావులేకుండా నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసి మొదటిదఫా ఇండ్లను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. దశలవారీగా ప్రతి పేద కుటుంబానికి గృహవసతి కల్పిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధి నిధుల మంజూరులో రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా అనునిత్యం శ్రమిస్తున్నానని, నిధులకోసం ప్రభుత్వాన్ని ఎదురించడానికైనా వెనుకాడబోనన్నారు. నాలుగు పంచాయతీల పరిధిలో 136మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరిపత్రాలు అందించడం జరిగిందని, రూ.60లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధుల ద్వారా చుంచుపల్లి మండలంలోని ధన్బాద్, అంబేద్కర్ నగర్, రాంపూర్లో నిర్మించిన జిపి కార్యాలయాలు, లక్ష్మీదేవిపల్లి మండలంలోని అనిశెట్టిపల్లి, లక్ష్మీదేవిపల్లిలో రూ.24లక్షల వ్యయంతో నిర్మించిన జిపి కార్యాలయం మీటింగ్ హాల్, అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని, అదేవిధంగా విద్యానగర్, సారయ్య కాలనీల ప్రజల త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రూ.70లక్షలతో వాటర్ ట్యాంక్, నూతన పైప్ లైన్ నిర్మాణం, పైపులైన్ల పొడగింపు పనులకు శంకుస్థాపన, విద్యానగర్లో రూ.5.22కోట్ల ఎల్డబ్ల్యూఈ నిధులతో నిర్మించిన భవనంలో నర్సింగ్ కళాశాలను ఎంపీ రఘురాం రెడ్డితో కలిసి ప్రారంభించడం జరిగిందని కూనంనేని తెలిపారు. ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ పేదలకు గౌరవప్రదమైన ఇండ్లు నిర్మించడమే లక్షంగా ప్రభుత్వం పనిచేస్తోందని, సొంత ఇల్లు పేదకుటుంబాల కల అని, ఆ కళను నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోందని, కేంద్రం నుంచి ఆశించినంత సహాయం అందకపోయినప్పటికీ పక్కాగృహాలు, ఇతర సంక్షేమ పథకాలు అమలు నిర్విరామంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం అందిస్తానని పేరొన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులునాగ సీతారాములు, ఆళ్ల మురళి, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, గ్రంధాలయ చైర్మన్ వీరబాబు, కూచిపూడి జగన్, రజాక్, పూనెం శ్రీనివాస్, చింతలపూడి రాజశేఖర్, చీకటి కార్తీక్, సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, కొమారి హన్మంతరావు, దీటి లక్ష్మీపతి, వట్టికొండ మల్లికార్జునరావు, జక్కుల రాములు, మునిగడప వెంకటేశ్వర్లు, తాళ్లూరి పాపారావు, తహసీల్దార్లు కృష్ణప్రసాద్, శిరీష, కృష్ణ, ఎంపిడివోలు భారతి, అంకుబాబు, శుభాషిణి, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, పిఆర్ ఏఈ శివలాల్, నవీన్, రామకృష్ణ, విద్యుత్ శాఖా ఏఈ రఘురామయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటస్వామి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో యూరియా సరఫరాపై ఎమ్మెల్యే దొంతి సమీక్షా సమావేశం

పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి ,ఇతర జిల్లా అధికారులుప్రజా గొంతుకు న్యూస్ నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జిల్లా కలెక్టర్ గారితో కలిసి యూరియా సరఫరాపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం ఈ రోజు నాటికి యూరియా సరఫరా ఈ సంవత్సరం నేటితో పోలిస్తే సరఫరా ఎక్కువగానే ఉందని అన్నారు.ఒకటి రెండు చోట్ల సరఫరా కొద్దిగా ఆలస్యమైతే దాన్ని ప్రతిపక్షాలు కావాలని రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు.యూరియా సరఫరా స్వల్పంగా తక్కువగా ఉన్న మండలాల్లో వెంటనే సరఫరా చేయాలని ఆదేశాలు జారీచేశారు.ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు సరఫరా కేంద్రాలు, ఫెర్టిలైజర్ సెంటర్ల వద్ద ఉండి పకడ్బందీగా సరఫరా చేస్తున్నారని,మరింత పకడ్బందీగా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల వ్యవసాయ విస్తీర్ణం బట్టి యూరియా అందించాలని అన్నారు .ఈ సంవత్సరం మొక్కజొన్న పంట సాగు నియోజకవర్గంలో గణనీయంగా పెరిగిందని, దాదాపు 9 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు పెరిగిందని , మొక్కజొన్న పంటలకు కూడా సరిపడా యూరియా అందించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో డీఏఓ అనురాధ, ఆర్డీఓ ఉమారాణి,డీసీఓ నీరజ ఇతర జిల్లా అధికారులు, తహసీల్దార్లు,మండల వ్యవసాయ అధికారులు, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్,పీఏసీ యస్ ఛైర్మెన్ రమణా రెడ్డి పాల్గొన్నారు.

# షైన్ హై స్కూల్ లోఘనంగా ఉపాధ్యాయ దినోత్సవవేడుకలు





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ స్థానిక షైన్ హై స్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు చాలా ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 5 పబ్లిక్ హాలిడే అవడంతో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిపారు. టీచర్స్ డేని ఉద్దేశించి ఉపాధ్యాయులు పిల్లలు ప్రసంగాలు ఇచ్చారు.ఈ కార్యక్రమానికి యం ఇ ఓ డి. పుల్లయ్య ముఖ్య అతిధిగా విచ్చేసారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు అందరు పిల్లల్ని ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాలని మంచి లక్ష్యాలతో పిల్లలు సమాజంలో అడుగుపెట్టడానికి స్ఫూర్తి ని ఇవ్వాలని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక గొప్ప ఉపాధ్యాయుడు అని ఆయనని ఆదర్శంగా తీసుకుంటే దేశ భవిషత్తు తీర్చి దిద్దోచ్చు అని అన్నారు. ఉపాధ్యాయులు అందరు పిల్లల భవిషత్తు కు బంగారు బాటలు వేయాలని దేశ ప్రగతి తరగతి గదిలోనే ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో యం ఇ ఓ డి.పుల్లయ్య కరెస్పాండంట్ అన్సార్ పాషా డైరెక్టర్ లాల్ మహమ్మద్ ప్రిన్సిపాల్ శ్వేత అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మండలం కేరళ పాఠశాలలో ఘనంగా ఓనం పండుగ వేడుకలు




ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు పాఠశాల చైర్మన్ కె ఎస్ బెన్ని గారు ఓనం పండుగ పురస్కరించుకొని జ్యోతి ప్రజ్వలింప చేస్తూ మాట్లాడుతూ మన దక్షిణ భారతదేశంలో జరుపుకునే ఎంతో ప్రాచీన చరిత్ర ఉన్న పండుగ ఓనం పండుగ అంటూ ప్రాచీన కాలం నుండి మావలి చక్రవర్తిని పూజించడం ద్వారా ఓనం పండుగ ప్రత్యేకత మొదలైందని కేరళ రాష్ట్రంలో పది రోజులు జరుపుకునే అతిపెద్ద ముఖ్య పండుగ ఓనం పండుగ దీనిని వర్షపు పువ్వుల పండుగ గా అని కూడా అంటారు ఇట్లాంటి సాంప్రదాయకమైన ప్రాచీన చరిత్ర ఉన్న పండుగలను విద్యార్థిని విద్యార్థులకు తెలియపరుస్తూ ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం5 సెప్టెంబర్2025

# జర్నలిస్టులారా సమస్యలపై కదం తొక్కుదాం!



రంగారెడ్డి జిల్లా 3వ మహాసభకు షాద్‌నగర్ నియోజకవర్గ సన్నాహక సమావేశం విజయవంతం మహాసభ నిర్వహణ కమిటీ చైర్మన్ చిలువేరు సురేష్ పిలుపు షాద్‌నగర్, సెప్టెంబర్ 5(ప్రజా గొంతుక):"జర్నలిస్టులారా%ౌ% ఒక్కటిగా నిలబడుదాం. సమస్యలపై కదం తొక్కుదాం. చర్చించి, సాధించే దిశగా ముందుకు సాగుదాం" అని టెలంగానా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (%ఔజీఖీ%) నాయకులు పిలుపునిచ్చారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని జర్నలిస్టుల సమావేశం గురువారం జహంగీర్‌పీర్ దర్గాలో జరిగింది. వచ్చే నెల 26న జరగనున్న రంగారెడ్డి జిల్లా 3వ మహాసభ సన్నాహక సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ జర్నలిస్టులు తమ సమస్యలను వివరిస్తూ చర్చించగా, వాటి పరిష్కారానికి పోరాటం తప్పనిసరి అని జిల్లా నాయకులు హామీ ఇచ్చారు. అనంతరం టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు జహంగీర్‌పీర్ బాబాకు నైవేద్యం సమర్పించారు.పోరాటాలకు శ్రీకారం %-% చైర్మన్ చిలువేరు సురేష్"ఇది జర్నలిస్టు సమస్యల సాధనలో తొలి అడుగు మాత్రమే. భవిష్యత్తులో మరింత కఠినమైన పోరాటాలు జరగనున్నాయి. వచ్చే నెల మహాసభల్లో అన్ని అంశాలు చర్చకు వస్తాయి. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలి" అని మహాసభ నిర్వహణ కమిటీ చైర్మన్ చిలువేరు సురేష్ స్పష్టం చేశారు.రాజీలేని పోరాటం %-% ప్రధాన కార్యదర్శి శ్రీనివాస చారిజర్నలిస్టుల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటం సాగుతుందని, స్థానిక సమస్యలను ప్రధాన ఎజెండాగా తీసుకుని ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉందని మహాసభ నిర్వహణ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస చారి పిలుపునిచ్చారు.మౌనంగానే ఎదుగుదాం %-% ఉపాధ్యక్షుడు షేరిబాయి గణేష్"మన పోరాటానికి ప్రత్యేకమైన ప్రచారం అవసరం లేదు. మౌనం గానే కూడా పోరాటం చేయగలం. జర్నలిస్టుల ప్లాట్ల సమస్యతో పాటు అనేక అంశాలను సాధించే వరకు వెనక్కి తగ్గం" అని ఉపాధ్యక్షుడు షేరిబాయి గణేష్ అన్నారు.ఒక్కటిగా ఉంటేనే విజయం %-% సీనియర్ జర్నలిస్టు ఎల్. మోహన్ రెడ్డి"పాత్రికేయులు అందరూ ఒక్కటిగా ఉంటేనే సమస్యల పరిష్కారం సాధ్యం. కేవలం వృత్తిపైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూసుకోవాలి. జర్నలిస్టుల ప్లాట్ల కోసం, ఆరోగ్య భద్రత కోసం సంఘం బలమైన పోరాటం చేయాలి" అని ఆయన అన్నారు.ఎల్లప్పుడూ అండగా ఉంటాం %-% జర్నలిస్టు కేపీ"జర్నలిస్టులకు అన్యాయం జరిగితే సహించే ప్రసక్తే లేదు. క్రమశిక్షణతో సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం సాధించాలి" అని జర్నలిస్టు ఎండి ఖాజా పాషా (కేపీ) అన్నారు.సమావేశంలో పాల్గొన్నవారుటిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మూడవ మహాసభ నిర్వహణ కమిటీ చైర్మన్ చిలువేరు సురేష్, సలహాదారు ఎండి ఖాజా పాషా (కేపీ), ప్రధాన కార్యదర్శి శ్రీనివాస చారి, ఉపాధ్యక్షుడు షేరిబాయి గణేష్, జిల్లా కార్యదర్శి సైదులు, ఉపాధ్యక్షులు లక్కాకుల రమేష్ కుమార్, ఆంజనేయులు, నియోజకవర్గ నేతలు రాఘవేందర్ గౌడ్, నరేష్, సీనియర్ జర్నలిస్టులు ఎల్. మోహన్ రెడ్డి, భవాని వేణుగోపాల్, ఇతరులు పాల్గొన్నారు.నియోజకవర్గంలోని కొత్తూరు, కేశంపేట, బూర్గుల మండలాలు సహా అన్ని ప్రాంతాల జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






# సన్ షైన్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రతి ఒక్క విద్యార్థి ఉపాధ్యాయుల శ్రమని గుర్తించాలి ...కష్టపడి మంచి ఉన్నత శిబిరాలను అందుకోవాలి - ఎంఈఓ మహేష్. ప్రజా గొంతుక ప్రతినిధి//కాల్వశ్రీరాంపూర్( మేడిద రవీందర్ రెడ్డి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలోని సన్ షైన్ పాఠశాలలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలు పోషిస్తూ తరగతి గదుల్లోకి వెళ్లి పాఠాలు చెప్పి తమ ప్రత్యేకతను చూపించారు. చిన్నారులు సంతోషంతో, ఉత్సాహంతో కార్యక్రమాలలో పాల్గొని పాఠశాల ఆవరణను సందడిమయం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మండల విద్యాశాఖ అధికారి మహేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ "ఉపాధ్యాయులు చెప్పే మాటలు, పాఠాలను శ్రద్ధగా విని, వాటిని జీవితంలో ఆచరించాలనీ కోరారు. విద్య అనే వెలుగుతోనే మన భవిష్యత్తు ప్రకాశిస్తుంది అని తెలిపారు. పరిశుభ్రత, క్రమశిక్షణ, కృషి ప్రతి విద్యార్థిలో ఉండాలి. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం పాటిస్తేనే మీరు మంచి పౌరులుగా ఎదగగలరు" అని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ మరియు ఉపాధ్యాయుల బృందం కలిసి ఎంఈఓ మహేష్ ను సన్మానించి అభినందనలు తెలిపారు.పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ మాట్లాడుతూ "ప్రతి విద్యార్థి భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం అని అన్నారు. వారు ప్రతిరోజూ ఎంతో శ్రమిస్తూ తమ జీవితంలోని అమూల్యమైన సమయాన్ని విద్యార్థుల కోసం ఇస్తున్నారు అని తెలిపారు. ఉపాధ్యాయుల పాఠాలు శ్రద్ధగా విని, సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదివితేనే మీరు ఉన్నత శిఖరాలకు చేరుకోగలరు అని తెలిపారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుల కృషిని గుర్తించాలి" అని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా పిల్లలందరూ తమ ఒక్క తరగతి క్లాస్ టీచర్ ను సన్మానించారు. ఈ వేడుకలో కరస్పాండెంట్ సయ్యద్ నసీర్, ఉపాధ్యాయులు నిహారిక, మమత, అంజుమ్, జెస్సి, సుప్రియ, సుమలత, అభిలాష, మహాలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంజయ్య యాదవ్ ఆగ్రహం "నా ఆస్తులన్నీప్రజలముందు




పెట్టడానికి సిద్ధం.. నీ ఆస్తులపై నువ్వు సిద్ధమా?"బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ సంచలన వ్యాఖ్యలు"ఎమ్మెల్యేగా గుంటభూమి కూడా సంపాదించలేదు" %-% అంజయ్య సవాల్‌శాద్‌నగర్, సెప్టెంబర్ 5(ప్రజా గొంతుక)ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. గురువారం పార్టీ క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు."నేను ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు పనిచేశాను. కానీ గుంటభూమి కూడా సంపాదించలేదు. నువ్వు సర్పంచ్ అవ్వకముందు ఎన్ని ఆస్తులు కలిగి ఉన్నావు? ఇప్పుడు ఎమ్మెల్యేగా అయ్యాక ఎన్ని సంపాదించావు? ఈ విషయం ప్రజల ముందే తేల్చుకుందాం" అని సవాల్ విసిరారు."నా దగ్గర పనిచేసిన పీఎలు, గన్‌మెన్లు ఇప్పుడు నీ దగ్గర పని చేస్తున్నారు. వాళ్లను అడిగితే ఎవరి చరిత్ర ఏమిటో బయటపడుతుంది. నీకు నచ్చిన ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా విచారణ జరిపించుకుందాం. నేను ఎలాంటి విచారణకైనా సిద్ధమే. అవసరమైతే దేవాలయం పాదాలపై ప్రమాణం చేద్దాం" అని అంజయ్య యాదవ్ సవాల్ విసిరారు."నా కుమారులపై ఆరోపణలు తగవు"తన కుమారులపై ఎమ్మెల్యే శంకర్ చేస్తున్న ఆరోపణలను అంజయ్య యాదవ్ తోసిపుచ్చారు."వాళ్లు స్వంతంగా వ్యాపారం చేసి 20 ఏళ్ల క్రితమే హైదరాబాద్‌లో ఇళ్లు కొన్నారు. నేను ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. తప్పు చేస్తే కోర్టుకెళ్ళండి. లేకపోతే దేవాలయంలో ప్రమాణం చేద్దాం" అని ఆయన పేర్కొన్నారు."నా వృత్తి వ్యవసాయం %-% లంచం ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు"తన ఆస్తుల వివరాలు చెబుతూ అంజయ్య యాదవ్ అన్నారు:"నా జీవితంలో పటేల్ పట్వారిగా, ఎంపీపీగా, జడ్పీటీసీగా, రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేశాను. నా పేరిట కేవలం 13 ఎకరాల పైచిలుక భూమి మాత్రమే ఉంది. నా తండ్రి 100 ఎకరాల ఆసామీ. వ్యవసాయమే నా వృత్తి. ఎప్పుడూ లంచం తీసుకోలేదు, ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదు" అని స్పష్టం చేశారు.ప్రజలే తీర్పు చెబుతారు"సుద్దపూస, సత్యహరిచంద్రులు ఎవరో ప్రజలే నిర్ణయిస్తారు. నా ఆస్తులన్నీ ప్రజల ముందుంచేందుకు సిద్ధం. నీ ఆస్తులపై విచారణకు నువ్వు సిద్ధమా?" అని శంకర్‌ను మరోసారి సవాల్ విసిరారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, నాయకులు నటరాజ్, శ్రీధర్ రెడ్డి, మెండే కృష్ణ, మురళీధర్ రెడ్డి, పద్మా రెడ్డి, హాఫీజ్, రాజరమేశ్వర్ రెడ్డి, గోవిందు అశోక్, రెడ్డి నర్సింలు, ప్రేమ్ కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# జార?ండ్ తరహాలో ఉద్యమకారులను గుర్తించాలి



సంగిశెట్టి క్రిస్టఫర్ భువనగిరి 4 ప్రజా గొంతుక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను ఝూర?ండ్ తరహాలో గుర్తించాలని మలిదశ ఉద్యమకారుడుతెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంఘీశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయన గురువారంవిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జార?ండ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను గౌరవిస్తూ ప్రతి నెల నెల గౌరవ వేతనం ఇస్తూ ఇండ్లు హెల్త్ కార్డు బస్సు పాసు లాంటి రాయితీలు కల్పిస్తూ గౌరవిస్తుంది మరి తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను నేటి వరకు గుర్తించకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి 250 గజాల ఇంటి స్థలంతో పాటు 30 వేల రూపాయల పెన్షన్ ఇచ్చి తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు

# హరీష్ రావు నువిమర్శించే నైతిక హక్కు కవితకు లేదు..



ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రజాగొంతుక//నర్సాపూర్ సెప్టెంబర్04//కే సి ఆర్ కు కుడిభుజం లాంటి హరీష్ రావు పార్టీకి నిజమైన సంపద అలాంటి వ్యక్తిని అవమాన పరిచేలా మాట్లాడడం కవిత అవివేకమని,హరీష్ రావు ను విమర్శించే నైతిక హక్కు కవితకు లేదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కే సి ఆర్ చెప్పిన ప్రతి పనిని నిస్వార్ధంగా చేసి ఒక నేతగా, ఎమ్మెల్యే గా మంత్రిగా ఎదిగారని,ఆయన సమర్ధవంతమైన నాయకుడని ఆమె తెలిపారు.కాంగ్రెస్ డొల్ల ధనాన్ని ఎప్పటికప్పుడు ఎండ కడుతూ మాట్లాడం ఆయన నైజమన్నారు.అలాంటి వ్యక్తిపై ఆరోపణలు చేయడం చాలా విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.పార్టీ గుర్తు,జండా రంగు,ఉద్యమ మార్గదర్శకాలపై టి ఆర్ ఎస్ ఆవిర్భావంకుందే కృషి చేసిన వ్యక్తి హరీష్ రావు అని ఆమె తెలిపారు.శాసన సభలో కాళేశ్వరం పై 30సార్లు మైక్ కట్ చేసినా హరీష్ రావు వాదనలతో మూడు చెరువుల నీళ్లు తాగించాడని ఆమె గుర్తు చేశారు.



# 9 వ. రోజు ఘనంగా నవరాత్రుల అందుకున్న గణనాథుడు ...

వనపర్తి జిల్లా (ప్రజా గొంతుక )సెప్టెంబర్ 4అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వంగూరు సంధ్య రవి ప్రసాద్.....వనపర్తి జిల్లా కేంద్రంలోని పట్టణంలో 33 వ.వార్డులో వల్లబ్ నగర్ గురువారం రోజు తొమ్మిది రోజులు నవరాత్రుల అందుకుని పదవరోజు అడుగుపెడుతున్న శుభ సందర్భంగా హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో పూజలు అర్చన తీర్థ ప్రసాదాలు చేయించారు అనంతరమే ఈ కార్యక్రమంలో అన్నదాన ప్రసాదం కార్యక్రమాన్ని 500 మందికి భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న %బా.ా.చీ% రమేష్ మాట్లాడుతూ. వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి భక్తిశ్రద్ధలతో అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ముఖ్యంగా వనపర్తి జిల్లా పరిధిలోని ప్రజలలో ఉన్న సోదరభావం, ఐక్యత ఎంతో సంతోషాన్ని కల్పిస్తుందని ప్రజలందరూ ఈరోజు నుండి నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు, నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ప్రకాష్ పవన్ అజయ్ రాజేందర్ కిషోర్ మహేష్ బాబు వేణు నరేష్ శివ మామ్స్ కార్తీక్ బాలు దయాకర్ నవీన్ అరుణ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో వర్ధంతి సందర్భంగా అన్నదానం




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ లో కీర్తిశేషులు నల్లమల శ్రీనివాసరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి సోదరులు నల్లమల అమర్ నాథ్ ఉమామహేశ్వరి మరియు గోపికృష్ణ కిరణ్మయి సహకారంతో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు శ్రీనివాసరావు పవిత్రాత్మకి శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు.మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వనపర్తి జిల్లాలో యూరియా కొరత లేదు - రైతులకు ప్రస్తుత అవసరాల మేరకు ఇవ్వండి



వనపర్తి రూరల్ (ప్రజా గొంతుక) సెప్టెంబర్ 4 పంటకు రెండవ సారి వేయాల్సిన యూరియాను ముందస్తుగానే కొనుక్కోవాలనుకోవడం సరి కాదు - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభివనపర్తి జిల్లాలో గత సంవత్సరం కంటే ఎక్కువ యూరియా అందుబాటులో ఉందని, రైతులు అనవసర అనుమానంతో పంటకు రెండవసారి వేయాల్సిన యూరియా సైతం ఇప్పుడే కొని పెట్టుకోవాలి అనుకోవడం వల్ల మిగతా రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. గురువారం వనపర్తి మండలం పెద్ద గూడెం గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదామును కలెక్టర్ తనిఖీ చేశారు. రికార్డుల ప్రకారం, వాస్తవిక యూరియా నిల్వలను పరిశీలించారు. పి. ఏ.సి.ఎస్ చైర్మన్లు సకాలంలో యూరియా కొరకు డి.డి.లు కట్టి రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం అక్కడే రైతులతో మాట్లాడారు. ఇంకా ఒక లోడ్ యూరియా తెప్పిస్తే ఈ ప్రాంతంలో అందరికీ సరిపోతుందని రైతులు కలెక్టర్ కు సూచించారు. స్పందించిన కలెక్టర్ వనపర్తి జిల్లాలో గత సంవత్సరం కంటే ఎక్కువ యూరియా వచ్చిందని, పాత నిల్వలు సైతం ఉన్నాయన్నారు. కేవలం మళ్ళీ యూరియా దొరుకుతుందో లేదో అనే భద్యాందోళనతో కొంతమంది రైతులు ప్రస్తుత అవసరానికి మించి కొనడం వల్ల ఇతర రైతులకు ఇబ్బందులు కలుగుతుందన్నారు. మలి దఫా వేయాల్సిన యూరియా సైతం ఇప్పుడే కొని పెట్టుకోవడం సరి కాదన్నారు. యూరియా నిరంతరం వస్తూనే ఉంటుంది కాబట్టి రైతుకు అనవసర ఆందోళన పడి ఉదయాన్నే లైన్లో వేచి ఉండాల్సిన పని లేదన్నారు. జిల్లాలో గత సంవత్సరం ఇంతకన్నా తక్కువ యూరియా ఉండిందని కానీ ఎక్కడ సమస్య తలెత్తలేదన్నారు. ఇప్పుడు ఎక్కువ యూరియా అందుబాటులో ఉన్నప్పటికినీ సమస్యలు రావడం ఏమిటని అన్నారు. ఇప్పుడు ఎంత అవసరమో అంత మాత్రమే తీసుకెళ్లాలని తర్వాత మళ్ళీ తీసుకోవచ్చని రైతులకు భరోసా కల్పించారు.జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, వనపర్తి తహసీల్దార్ రమేష్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి, పి. ఎ సి.ఎస్ సిబ్బంది, రైతులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# రాయికల్ పట్టణ మండల పరిధిలో వీధికుక్కల బెడద

జగిత్యాల నియోజకవర్గం ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో మరియు మండల వీధికుక్కల బెడద తీవ్రంగా పెరుగుతోంది. ఈ సమస్యపై ఆందోళన చెందిన పట్టణ ప్రజలు మున్సిపల్ కమిషనర్‌కు గురువారం వినతిపత్రం సమర్పించారు.పట్టణంలోని వీధుల్లో సంచరించే కుక్కలు తరచూ ప్రజలపై దాడులు చేసి గాయపరుస్తున్నాయి.ఇటీవల పదుల సంఖ్యలో పిల్లలు, పెద్దలు కుక్కల దాడులకు గురై ఆస్పత్రి పాలైన ఘటనలు చోటుచేసుకున్నాయి. చర్మవ్యాధులతో బాధపడుతున్న కుక్కలు కూడా వీధుల్లో తిరుగుతూ వాహనదారులపై దూకడం, వెంటపడడం వంటి ఘటనలు భయాందోళన కలిగిస్తున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు.ప్రజలు తమ భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కోరుతూ,పట్టణాన్ని వీధికుక్కల బెడద నుండి విముక్తి కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సామల్ల సతీష్, లింగ శ్రీనివాస్, అందె శంకర్, అల్లె నర్సయ్య,శ్రీ గద్దె సుమన్, కడకుంట్ల మనోహర్, గట్ల కిషన్, వాసం గంగాధర్, నవీన్ తదితరులు వినతి పత్రం అందజేశారు.



# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

జగిత్యాల నియోజకవర్గం ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సెప్టెంబర్ 5 సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం ముందుగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ జే తిరుపతి రావు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల సమర్పించి కొబ్బరికాయ కొట్టడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ జె వేణుగోపాలరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల గొప్పదనం గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఎల్లప్పుడు ఉపాధ్యాయులు చెప్పిన మాటలు వినాలి ఉపాధ్యాయులను గౌరవించాలని తెలియజేశారు. సమాజంలో ఉన్న అన్ని వృత్తుల వారిని తయారు చేసేది ఉపాధ్యాయుడైన అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ గొప్పతనం వివరించే పాటల మీద నృత్యాలు ,గేయం పాడుతూ అందరిని అలరించారు. అనంతరం విద్యార్థులు వివిధ భాషలలో ఉపాధ్యాయ దినోత్సవం గురించి ఉపన్యాసాలు ఇచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కలిసి పాఠశాల డైరెక్టర్ కి ప్రిన్సిపల్ సార్ కి సన్మానం చేశారు. అనంతరం విద్యార్థులు వారి వారి తరగతి ఆచార్యులకు పుష్పగుచ్చం, శాలువా స్వీటు మరియు బహుమతి అందజేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గారు ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పాడి పశువుల కొనుగోలు పారదర్శకంగా జరగాలి





జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి... ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఇందిరా మహిళ డైరీ లబ్ధిదారులకు స్వయం ఉపాధికి అందించే పాడి పశువుల కొనుగోలు పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మధిర కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మధిర నియోజకవర్గం లో 5 మండలాలలో పైలట్ ప్రాజెక్టు గా అమలులో భాగంగా ఇందిరా మహిళ డెయిరీ పాడి పశువుల కోనుగొలు టీం సభ్యులక నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొని, కమిటి సభ్యులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంలో మొత్తం 20 వేల మంది లబ్ధిదారులకు 2 పశువుల చొప్పున 40 వేల పాడి పశువులు పంపిణీ చేయడం జరుగుతుందని, మొదటి విడత క్రింద సెప్టెంబర్ 6 నాడు పశువుల కొనుగోలు బృందాలు వెళ్లాల్సి ఉంటుందని అన్నారు.ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు ఆరంభం నుంచి కట్టుదిట్టంగా జరగాలని ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వవద్దని అన్నారు.పశువుల కొనుగోలు కోసం 10 బృందాలు ఏర్పాటు చేశామని ప్రతి బృందంలో 6 మంది సభ్యులు ఉంటారని అన్నారు. పశువుల కొనుగోలులో ఎటువంటి తప్పులు జరిగినా కఠినమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పారదర్శకంగా నాణ్యమైన పశువులను కొనుగోలు చేసి ప్రాజెక్టు సక్సెస్ చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. పైరవీలకు తావు లేకుండా ఆసక్తి అనుభవం ఉన్న లబ్ధిదారులను ముందుగా ఎంపిక చేసి పశువులు అప్పగించాలని ఎట్టి పరిస్థితుల్లో లబ్ధిదారులు పశువులు అమ్మడానికి వీలు లేదని అన్నారు. పాడి పశువుల కొనుగోలులో లబ్ధిదారులు కూడా భాగస్వామ్యం కావాలని వారి అనుమతితోనే కొనుగోలు ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల కొనుగోలు కు సంబంధించి డాక్యుమెంటేషన్ పక్కాగా ఉండాలని ప్రతి పశువుకు తప్పనిసరిగా భీమా కల్పించాలని అన్నారు. పశువుల రవాణా నిబంధనల ప్రకారం జరగాలని ఎక్కువ పశువులు ఒకే వాహనంలో రవాణా చేయరాదని అన్నారు.పాడి పశువుల ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ అధికారులు పక్కాగా పర్యవేక్షించాలని పశువులకు అవసరమైన ఆహారం ముందుగానే సిద్ధం చేసుకోవాలని ప్రతి పశువుకు ట్యాగ్ తప్పనిసరిగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో రీసైక్లింగ్ కు ఆస్కారం ఉండవద్దని అన్నారు.పాడి పశువులు కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందించిన తర్వాత జిల్లాలో ర్యాండంగా తనిఖీలు నిర్వహించి రిపోర్టు తెప్పించుకుంటానని ఎటువంటి పొరపాట్లు జరిగిన కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల గ్రౌండింగ్ చేసిన తర్వాత యూని ఫోటో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీఏ ఎన్.సన్యాసయ్య ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్ బాబు ట్రైబల్ వెల్ఫేర్ డిడి విజయలక్ష్మి మధిర తహసీల్దారు మండల రాంబాబు మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్ ఎంపీడివోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# గౌడ సంఘం గణపతి లడ్డు కైవసం చేసుకున్న నటరాజ్ గౌడ్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 04:మెదక్ జిల్లా. శివంపేట గ్రామ గౌడ సంఘం యువకుల ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన గణపతి ఐదు రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు.హనుమాన్ ఆలయం వద్ద గణపతి లడ్డు ను వేలం వేశారు, 20 వేల రూపాయలకు వేలంపాటలోవరస 3 సారి కైవసం చేసుకున్న %ఎ%6 రిపోర్టర్ పెద్ద గౌని నటరాజ్ గౌడ్. గౌడ సంఘం సభ్యులు యువకులు నటరాజ్ గౌడ్ ను లడ్డు మూడోసారి కైవసం చేసుకున్నందుకు ఘనంగా శాలువా తో సన్మానించారు.గౌడ సంఘం యువకులుశ్రీరాం గౌడ్, బబ్లు గౌడ్, సాయి ఈశ్వర్ గౌడ్, పవన్ గౌడ్, రాకేష్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు రామా గౌడ్, పోచ గౌడ్, ఈసారపు రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఉదండాపురం ప్రకాష్ గౌడ్, బాసంపల్లి నర్సింలు గౌడ్, బాసంపల్లి స్వామి గౌడ్, బాసంపల్లి రాజు గౌడ్, పత్రాల రాజు గౌడ్, పెద్ద గోని శ్రీనివాస్ గౌడ్, రాధాకృష్ణ గౌడ్, కొత్తపేట నర్సింలు గౌడ్, పాల్గొన్నారు.

# మోటార్ వాహన ఇన్రోడ్డు భద్రత అవగాహనా సదస్సు నిర్వహించిన





షేక్ జాన్ షాహిద్ - 108 సేవల ఉమ్మడి జిల్లాల ప్రోగ్రామ్ మనజేర్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 4 ) జీవీకే ఈ.ఎమ్.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ మెదక్ ఉమ్మడి జిల్లాలో 108 సేవలు ప్రభుత్వ సహకారం తో పనిచేస్తున్నాయని జిల్లాలో ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ షాహిద్ తెలిపారు. మెదక్ జిల్లాలో 20, సిద్దిపేట జిల్లాలో 26 మరియు సంగారెడ్డి జిల్లాలో 28 అంబులెన్సు లు ఉన్నాయని, మొతంగా ఉమ్మడి జిల్లాల్లో 74 - 108 అంబులెన్సు లు నిరంతరమ్ ప్రజలకు సేవాలాందిస్తున్నాయని తెలిపారు. మొతంగా ఉమ్మడి జిల్లాల్లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ 170 మరియు అంబులెన్సు పైలట్స్ 170 మంది ఉన్నారని తెలిపారు. సిబ్బందికి ప్రతి ఆరు నెలలకి ఒకసారి వైద్య సేవలపట్ల మరియు రోడ్డు భద్రత అవగాహనా సదస్సు 6 రోజులు శిక్షణ తరగతులను నిర్వహించి అంబులెన్సు సిబ్బంది యొక్క నైపుణ్యత ను మెరుగుపరిచేలా చర్యలను తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమానికి శ్రీ శ్రీనివాస్ మోటార్ వాహన ఇన్స్పెక్టర్ మరియు గార్ల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహనా సదస్సు మరియు ట్రైనర్ శ్రీ అరుణ్ కుమార్ గారు విచ్చేసి సిబ్బందికి శిక్షణన తరగతులను నిరావహించారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లాలో ప్రోగ్రామ్ మనజేర్ షేక్ జాన్ షాహిద్ మాట్లాడుతూ ముఖ్యంగా మాతా శిశు మరణాలు తగ్గించేందుకు కృషి చేయాలి మరియు రోడ్డు భద్రత అవగాహనా సదస్సు 108 వాహనాల ద్వారా వైద్య సేవలు అందించే క్రమంలో ఆసుపత్రులకు తరలించే సందర్భాల్లో గర్భిణులు ప్రసవించే అవకాశం ఉందని అలాంటి సమయంలో మాతా శిశు మరణాలు జరగకుండా 108 వాహనాల టెక్నీషియన్లు అప్రమత్తంగా ఉండాలని శిక్షకులు అన్నారు. 108 సిబ్బందికి అధునాతన అత్యవసర వైద్య సహాయ పద్ధతులపై శిక్షణ, గర్భిణీలకు మరియు క్షతగాత్రులకు వారి ఇంటి నుండి ఆసుపత్రికి తరలించే క్రమంలో ఎలా వ్యవహరించాలి అన్న వైద్య పద్ధతులపై శిక్షణ, సిబ్బంది అప్రమత్తత, మెలకువలు మాతా శిశు మరణాల రేటును తగ్గిస్తాయి అన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ అధునాతన పద్ధతిలో శిక్షణ పొందాల్సి ఉందన్నారు. మాతా శిశు మరణాల రేటు తగ్గించటమే లక్ష్యంగా సిబ్బంది పని చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో మెదక్ జిల్లాలో మనజేర్లు కే. రవి కుమార్ మరియు కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం5 సెప్టెంబర్2025




# చెత్తా, పిచ్చి మొక్కలతో ఎర్రగుంటపాడు గ్రామపంచాయతీ :

సత్తుపల్లి సెప్టెంబర్ 4, ప్రజా గొంతుక న్యూస్: వేంసూరు మండల పరిధిలోని ఎర్రగుంటపాడు గ్రామపంచాయతీ కార్యాలయము లో పిచ్చి మొక్కలతో నిండి ఉంది, గ్రామపంచాయతీ ఆనుకొని చెత్తాచెదారం ఉందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయముకు వెళ్లే పరిస్థితి లేదని అక్కడ దోమలు చుట్టుముడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి ఉదయం వచ్చి కొంత సమయం ఉండి వెళ్ళిపోతున్నాడని పట్టించుకోవటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# .మండల టి ఎల్ ఎం మేళలో పెద్దొడ్డీ ప్రాథమిక పాఠశాలకు మొదటి బహుమతి...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని టిఎల్ఎం మేళా తేది 03.09.2025 నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ లో 5 థీమ్స్లలోని ర్వహించ బడింది. దాదాపుగా 147 టి ఎల్ ఎం లు ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథి గా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ రావడం జరిగింది. పది టిఎల్ఎం లను జ్యూరీ కమిటీ ఎన్నిక చేసి జిల్లాకు పంపడం జరిగింది.ఇందులో పెద్దొడ్డీ ప్రాథమిక పాఠశాల ఉపా ధ్యాయుడు నాగరాజు చేసిన టీచింగ్ లార్నింగ్ మెటీరియల్ కు మొదటి బహుమతి వచ్చింది. ఉదయం విజేతలకు మెమోంటోస్ మరియు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది.పాఠశాల హెడ్మస్టర్ వెంకటయ్య గారు ,చక్రధర్ సార్ ,విద్యార్థులు అభినందనలు తెలపారు.ఇట్టి కార్యక్రమంలో గౌరవ ఎం.ఈ.ఓ సురేష్, నరేష్ , పాఠశాల హెడ్మస్టర్ వెంకటయ్య,వివిధ పాఠశాలల హెడ్మస్టర్లు ,పెద్దోడ్డీ పాఠశాల విద్యార్థులు రాజశేఖర్, మధు ప్రియ, గణేష్ పాల్గొన్నారు.




# గర్భిణీ స్త్రీలకు మాతృదేవోభవ కానుక.

నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజు రెడ్డి ఆధ్వర్యంలో,శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 04:మెదక్ జిల్లా. శివంపేట మండలం, పలు గ్రామాలలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి తన సొంత నిధులతో చండి,రత్నపూర్ గ్రామానికి విచ్చేసి గర్భిణీ స్త్రీ లకు న్యూట్రిషన్ కిట్టును అందించడం జరిగింది. ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం గర్భిణి సమయంలో తీసుకోవాలని సదుద్దేశంతో, నియోజకవర్గ వ్యాప్తంగా, ప్రతిష్టాత్మకంగా మాతృదేవోభవ కార్యక్రమంలో భాగంగా శివంపేట మండలంలోని పలు గ్రామాలలో గర్భిణీ స్త్రీలకు అందించడం జరిగింది. పార్టీలకు అతీతంగా గర్భిణీ స్త్రీల సంక్షేమమే ధ్యేయంగా , మనసున్న మహారాజుగా ఆవుల రాజిరెడ్డి ముందడుగు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, పులిమామిడి నవీన్ గుప్త మాధవ రెడ్డి, సోనీ రవినాయక్, మాజీ జెడ్పిటిసిలు,లక్ష్మి కాంతం, కమలా పుల్ సింగ్, వారాల గణేష్, చింతల కర్ణాకర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కామిని శ్రీనివాస్, మురళి గౌడ్, అదేవిదంగా గర్భిణీ స్త్రీలు గ్రామస్తులు అంగన్వాడీ టీచర్ లు తదితరులు పాల్గొన్నారు.



# తంగళ్ళపల్లి గంగన్నగూడ రూట్‌లో బస్సులు నడపాలి

డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నేతలు శాద్‌నగర్, సెప్టెంబర్ 4(ప్రజా గొంతుక) కొద్ది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు కొందుర్గు మండలం వెంకిర్యాల వద్ద తాత్కాలిక బ్రిడ్జి తెగిపోవడంతో రాకపోకలు అంతరాయం కలిగాయి. దీంతో పేద విద్యార్థులు, రైతులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో తంగళ్ళపల్లి, విశ్వనాథపురం, చెరుకుపల్లి, గంగన్నగూడ గ్రామాల మీదుగా ఉదయం, సాయంత్రం రెండు పూటలా బస్సు సౌకర్యం కల్పించాలని షాద్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉషకు వినతిపత్రం అందజేశారు.ప్రజల ఇబ్బందులను తగ్గించండి %-% నేతల విజ్ఞప్తిగ్రామాల్లో విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లడంలో, రైతులు మార్కెట్ యార్డులకు చేరడంలో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని, తక్షణమే బస్సులు నడపాలని నేతలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు గుండేటి శివారెడ్డి, మండల నాయకులు ఎర్ర రవి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు





# షిరిడి సాయిబాబాను దర్శించుకున్న సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం జూనియర్ కాలేజీ సెంటర్లోని శ్రీ షిరిడి సాయిబాబా వారి మందిరాన్ని గురువారం నాడు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం నూతన కార్య నిర్వహణ అధికారి కే. దామోదర్ రావు సందర్శించారు. ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. మధ్యాహ్నం 12 గంటల హారతిలో ఈవో చేత హారతి పట్టించారు. గోత్రనామాలతో అర్చకులు వారి పేరున అష్టోత్తర నా మార్చన జరిపారు. ఆశీర్వచనం చేశారు. ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ ఈవోను శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు కురిచేటి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ టు కొమ్మనాపల్లి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు, కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# టీడబ్ల్యూజేఎఫ్ న్యాయ సలహాదారుగా కంచి రాజగోపాల్

జర్నలిస్టులకు వెన్నుదన్నుగా నిలుస్తారు %-% నాయకుల అభిప్రాయం షాద్‌నగర్, సెప్టెంబర్ 4(మన సాక్షి) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) షాద్‌నగర్ డివిజన్ న్యాయ సలహాదారుగా ప్రముఖ సీనియర్ న్యాయవాది కంచి రాజగోపాల్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ విషయాన్ని డివిజన్ అధ్యక్షుడు జే. రాఘవేందర్ గౌడ్, కార్యదర్శి నరేష్, జిల్లా కమిటీ సభ్యులు లక్కాకుల రమేష్‌కుమార్, నరసింహారెడ్డి గురువారం జేపీ దర్గాలో జరిగిన సమావేశంలో ప్రకటించారు.జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగాజర్నలిస్టుల వృత్తి నిర్వహణలో అనేక న్యాయ సమస్యలు ఎదుర్కొనే సందర్భాలు వస్తాయని, అలాంటి వేళల్లో కంచి రాజగోపాల్ సూచనలు, సలహాలు ఎంతో తోడ్పడతాయని వారు తెలిపారు. గతంలో కూడా ఆయన సామాజిక దృక్పథంతో జర్నలిస్టులకు అండగా నిలిచారని గుర్తుచేశారు.ఈ సందర్భంగా కంచి రాజగోపాల్ మాట్లాడుతూ %-% "జర్నలిస్టులు సమాజానికి అద్దం పట్టే వృత్తి నిర్వహిస్తున్నారు. వారికి ఎదురయ్యే న్యాయ సమస్యల్లో సలహాలు ఇవ్వడానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను" అని హామీ ఇచ్చారు.సభలో పాల్గొన్న పలువురు జర్నలిస్టు సంఘం నాయకులు, జిల్లా నాయకులు రాజగోపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# బదిలీపై వెళ్ళిన ఏపీ ఏం , సి సి లకు ఘన సన్మానం..

ప్రజా గొంతుక//హత్నూర సెప్టెంబర్04//బదిలీపై వెళ్ళిన ఏపీ ఏం సి సి లకు ఘనంగా సన్మానించారు. హత్నూర మండలం ఐకెపి ఏ పి ఎం గా గత కొంత కాలంగా ఇక్కడ విధులు నిర్వహించి బదిలీ పై ఆందోల్ మండలానికి వెళ్ళిన దేవేందర్,సి సి లు పద్మ వేణీ, కిష్టయ్య,మహేష్,నాగరాణి ,సావిత్రిలకు మండల సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి అధ్యక్షతన గురు వారం సన్మాన కార్యక్రమం.ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా %ణ-ణా% జ్యోతి పాల్గొని శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటో తో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ అనేది తప్పని సరి కానీ,మనం ఎక్కడ వెళ్ళినా మన వృత్తి ధర్మాన్ని పాటించడం బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పర్వీన్ షేక్, ఎంపిడిఓ శంకర్,డి పీఎం రమేష్ బాబు,అకౌంటెంట్ నాగమణి,ఆపరేటర్ నాజియా,మండల పరిధిలోని అన్ని గ్రామాల అధ్యక్షులు,వి ఓ ఏ లు పాల్గొన్నారు

# 69వ ఎస్.జి.ఎఫ్ క్రీడ సంబరాల ముగింపు. క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)

సెప్టెంబర్:04:: మద్దూరు న్యూస్::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలంలోని, తెలంగాణ మోడల్ స్కూల్ నందు 69వ స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ గత మూడు రోజుల నుండి నిర్వహించిన తదుపరి క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వీరిలో బాలుర వాలీబాల్ అండర్ 17 మరియు అండర్ 14 నందు రెబర్తి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాలను కైవసం చేసుకున్నారు. ద్వితీయ స్థానము సీనియర్ మరియు జూనియర్ జడ్పిహెచ్ఎస్ సలాకపూరం కైవసం చేసుకుంది. బాలికల విభాగంలో అండర్ 17 కేజీబీవీ మద్దూరు ద్వితీయ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ సలాకపూరం, అదేవిధంగా కోకో అండర్ 17 నందు తెలంగాణ మోడల్ స్కూల్ ప్రథమ స్థానము, ద్వితీయ స్థానం రెబర్తి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అండర్ 17 బాలికల విభాగంలో కేజీబీవీ మద్దూరు ప్రథమ స్థానంగా, ద్వితీయ స్థానం జడ్పిహెచ్ఎస్ మద్దూరు. మరియు అండర్ 14 కోకో బాలురు నందు ప్రథమ స్థానము రెబర్తి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానము, మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మద్దూరు అండర్ 14 కోకో బాలికలు ప్రథమ స్థానము, టి.ఎస్.ఎం.ఎస్ మద్దూరు ద్వితీయ స్థానము, కేజీబీవీ మద్దూరు కైవసం చేసుకోవడం జరిగింది. కబడ్డీ అండర్ 17 బాలుర ప్రథమ స్థానం టి.ఎస్.ఎం.ఎస్ మోడల్ స్కూల్ ద్వితీయ స్థానము, మరియు లద్నూర్ గ్రామ జడ్పిహెచ్ఎస్ అండర్ 14 ప్రథమ స్థానము టి.ఎస్.ఎం.ఎస్ మోడల్ స్కూల్ ద్వితీయ స్థానము జడ్పిహెచ్ఎస్ రేబర్తి అండర్ 17 కబడ్డీ బాలికలు ప్రథమ స్థానము కేజీబీవీ ద్వితీయ స్థానము టీజీ ఎంఎస్ అండర్ 14 ప్రథమ స్థానము టి.ఎస్.ఎం.ఎస్ ద్వితీయ స్థానము కేజీబీవీ. ఇట్టి క్రీడలలో పాల్గొన్నటువంటి విద్యార్థులకు, మండల అభివృద్ధి అధికారి రామ్మోహన్, మండల విద్యాధికారి వరదరాజు, టి.ఎస్.ఎం.ఎస్ ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులతో కలిసి బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ క్రీడల ముగింపు కార్యక్రమంలో, కార్యక్రమ ఇంచార్జ్ భాకి చంద్రభాను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల కార్యదర్శి ఇంతియాజ్ ,మహమ్మద్ రఫుత్ ఉమర్ ,కొండయ్య మరియు ప్రవంతి, ప్రేమ్ కుమార్ మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




## గద్వాల నియోజకవర్గం ఇన్చార్జి సరితమ్మ జన్మది వేడుకలకు ప్రతి ఒక్కరు హాజరు కావాలి...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4 (ప్రజా గొంతుక ):నడిగడ్డ ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల బహుజన నాయకురాలు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయం వద్ద సెప్టెంబరు 06న జరిగే జన్మదిన వేడుకలో కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ఆయాస్థాయిలజిల్లాతాలూకా,పట్టణ,మండల,గ్రామాల సీనియర్, యువ జన,విద్యార్థి విభాగాల నాయకు లు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని..టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్.. గారు రవి కోరారు.



## గణనాధుని సన్నిధిలో శివయ్య ఆరాధన

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: లక్ష్మీనగరం శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి వేడుకలలో ఆఖరి రోజు 108 శివలింగాలకు పంచామృత అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలం ఆలయ అర్చకులు శివనాగస్వామి ఆధ్వర్యంలో మహిళలు తెచ్చిన పుట్టమన్నుతో 108 శివలింగాలను తయారుచేసి ఉపవాస దీక్షలతో శివలింగాలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మహిళా భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయం

ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 4) సూర్యాపేట : సకల విఘ్నాలను తొలగించే వినాయకుని విగ్రహంను నెలకొల్పి గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని 19వ వార్డ్ మాజీ కౌన్సిలర్ సుంకరి అరుణ రమేష్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని 19వ వార్డు సిద్ధి వినాయక కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.గణేశుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. పండుగలు, ఉత్సవాలు ప్రజల ఐక్యతకు దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల లత రాంరెడ్డి, దంతాల అలివేలు, సంతోష్, పతాని సైదులు పుష్పలత, సీఐ గోపాలదాసు ప్రభాకర్ ప్రియాంక,గుండు అంజలి సురేష్, దుబ్బాక రేణుక ప్రభాకర్ రెడ్డి, ఆకారపు ఉషారాణి పరిపూర్ణాచారి, సుంకరి సైదమ్మ వెంకన్న, వాంకుడోత్ జ్యోతి, దొంగరి రేణుక సందీప్, సుంకరి మణిదీప్ సందీప్, పల్ల శ్రావణి రమేష్, వేగ్గలం బ్రహ్మాచారి, బానోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పెసర జనార్ధన్ రెడ్డిప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబరు 4) సూర్యాపేట: సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది గురువులదేనని శ్రీ సాయి త్రివేణి డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ పెసర జనార్ధన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ సాయి త్రివేణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం గురువారం కేక్ కట్ చేసి అధ్యాపకులను, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయుడి నుంచి మొదటి ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా, ఎన్నో పదవులు చేపట్టి అంచలంచెలుగా ఎదిగి దేశానికి ఎనలేని సేవలు అందించారని కొని ఆడారు. తల్లి జన్మనిస్తే, తండ్రి నడవడికను, ఉపాధ్యాయుడు క్రమశిక్షణను, జ్ఞానాన్ని కల్పిస్తాడని అన్నారు. విద్యార్థి, విద్యార్థినులు సమయాన్ని వృధా చేయకుండా లక్ష్యసాధన వైపు దృష్టి కేంద్రీకరించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల డైరెక్టర్ అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్, అధ్యాపకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గంజికుంట్ల గోపీనాథ్, ఉయ్యాల నరసయ్య, కె, వెంకట్, ఆవుల అంజయ్య, రమేష్,మల్లారెడ్డి, రవళి, అధ్యాపకేతర సిబ్బంది కోడి లింగయ్య, నాగరాజు, ప్రకాష్, విద్యార్థినులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## వార్డు సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న



33 వ వార్డు బిఆర్ ఎస్ ఇంచార్జీ మీలా వంశీ స్వాతిప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 4) సూర్యాపేట: పట్టణంలోని 33 వ వార్డు శ్రీరామ నగర్,విద్యా నగర్ వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు 33 వ వార్డు బిఆర్ ఎస్ ఇంచార్జీ మీలా వంశీ స్వాతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరాం నగర్ రోడ్ నెంబర్ 3 చివరిలో గణేష్ చౌరస్తా వెనుక భాగాన కుక్క చనిపోయి వాసన వస్తుందని కాలనీవాసులు తన దృష్టికి తేవడం తో తక్షణమే అక్కడ దారిన వెళ్లిపోయే బాటసారులకు కూడా ఇబ్బంది కలగకుండా సిబ్బందితో ఒక బ్యాగులో కుక్కని తీసుకొని స్వయంగా తానే రెండు కిలోమీటర్ల అవతల విడిచిపెట్టి రావడం జరిగిందని తెలిపారు. అలానే కాకుండా చనిపోయిన ప్రదేశంలో ఈగలు దోమలు బాగా ఉండటంతో వాతావరణానికి అసలే రోగాల బారిన వార్డు ప్రజలు పడకుండా స్వయంగా ఆ ప్రదేశంలో సీజనల్ వ్యాధులు వార్డు ప్రజలకు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ వేపించినట్లు చెప్పారు. వార్డులోని గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా తొమ్మిది గణేష్ మండపాల వద్ద బ్లీచింగ్ పౌడర్ తో శానిటేషన్ వేపించినట్లు తెలిపారు. వార్డు ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా నిత్యం అందుబాటులో ఉండనున్నట్లు పేర్కొన్నారు.

## ఎన్ హెచ్ఎం లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు 2 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్): నేషనల్ హెల్త్ మిషన్ లో భాగంగా పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు రావాల్సిన 2 నెలల పెండింగ్ వేతనాలు అనగా జూలై,ఆగస్టు తక్షణమే చెల్లించాలని ఎన్ హెచ్ ఎం ఔట్సోర్సింగ్ ఉద్యోగులు డిపిఓ కోట డిమాండ్ చేశారు.గురువారం రోజున ఉద్యోగులతో కలిసి డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీరామ్ కు వినతిపత్రం అందజేశారు.ప్రతి నెల 5వ తేదీన వేతనం ఇవ్వాలని ఉద్యోగుల సమస్యల వెంటనే పరిష్కారం చేయాలని డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీరామ్ ను మెదక్ జిల్లా ఉద్యోగులు కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ ఔట్సోర్సింగ్ మెదక్ జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ కోట,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రమేష్,డి.డీ.ఎం స్వాతి,డాటా ఎంట్రీ ఆపరేటర్ సంగీత మరియు తదితరులు పాల్గొన్నారు...

## వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి..జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:04హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 14వ మైలురాయి వద్ద నిమజ్జన స్థలాన్ని కలెక్టర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కలిసి పరిశీలినఈనెల 5న జరగనున్న గణేశ్ నిమజ్జనం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.నిమజ్జనానికి క్రేన్ల ఏర్పాటు గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలి...లైటింగ్, తాగునీరు, బందోబస్తు వంటి సౌకర్యాలను పూర్తి స్థాయిలో కల్పించాలని ఆదేశం...అన్ని ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం సంతృప్తి వ్యక్తం చేశారుసమావేశంలో అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, , డీఎస్పీ శివరాం రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మందడి రామ దుర్గారెడ్డి హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. సతీష్ రెడ్డి , హాలియా సబ్ ఇన్స్పెక్టర్ బి. సాయి ప్రశాంత్ , అనుముల మండల ఎం.పీ.డీ.వో , మరియు ఇతర డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు...



## పండుగలు ఐక్యతకు ప్రతీకలు...

మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 4) సూర్యాపేట: పండుగలు పరస్పర సహకారానికి ఒక వేదికగా నిలుస్తూ ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 45వ వార్డు విద్యానగర్ లోని వాసవి కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల 11వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన గణనాథుని విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.గత తొమ్మిది రోజులుగా గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయం అన్నారు. సకల విఘ్నాలను తొలగించే వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని అన్నారు.గణపతి నిమజ్జనోత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లపాటి రమేష్, కందిమల్ల శంకర్, హరి ప్రసాద్, నవీన్, యాదగిరి, గోవిందరావు, మార్కండేయ, ప్రశాంత్, బుద్దేష్, సత్యనారాయణ, వెంకన్న, రవి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## టైం స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:04నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం స్థానిక హాలియా టైం స్కూల్ లో సెప్టెంబర్ 5, గురువులకు అంకితమైన ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగావేడుకలు అత్యంత ఉత్సాభరితంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి. భారతదేశపు గొప్ప విద్యావేత్త, తత్వవేత్త మరియుమానవతావాది అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొనిప్రతి సంవత్సరం ఈరోజు ఉపాధ్యాయుల సేవలకు గౌరవం తెలిపే విధంగా వేడుకను జరుపుకుంటున్నాం.ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల సేవలను గౌరవించేలా పలు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈకార్యక్రమానికి పాఠశాల యజమాన్యమైన మంద నరేందర్ రెడ్డి, మరియు కత్తి కోటి రెడ్డి,అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులకుపుష్పగుచ్చాలు ఇచ్చి,అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు పాటలు, నాటకాలు, నృత్యాలు చేసి గురువుల పట్ల తమకృతజ్ఞతలు వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అయిన కత్తి కోటిరెడ్డిమాట్లాడుతూ "గురువులు విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే సౌదారులు. వారి సేవను స్మరించుకోవడంమన అందరి బాధ్యత " అని తెలియజేశారు. కార్యక్రమం చివరిలో మంద నరేందర్ రెడ్డి మరియు కత్తి కోటిరెడ్డిఆధ్వర్యంలో సన్మానం నిర్వహించబడింది. ఉపాధ్యాయులకు పుష్పగుచ్చాలు ఇచ్చి, శాలువాలు కప్పి, ప్రశంస పత్రాలుఅందజేశారు.

## చౌటుప్పల్ కాంప్లెక్స్ నందు సహస్ర దీపారాధన



గోశిక సుమతి కరుణాకర్ మాజీ ఎంపీటీసి చౌటుప్పల ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని చౌటుప్పల్ కాంప్లెక్స్ నందు గత పది సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సహస్ర దీపారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోశిక సుమతి మాట్లాడుతూ దీపారాధన అంటే దిక్పాలకులతో పావనం చేసి ,స్వాగతం పలుకుతూ, ధనం, ధాన్యం, దోషాలు లేకుండా, నరగోష ,లేకుండా ఆ భగవంతుడిని, దీపారాధనతో మన వ్యాపార కుటుంబం లో అష్ట ఐశ్వర్యాలు కలగాలని, దేశం లోని ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్ధన అని అన్నారు. దిపో జ్యోతి: పరం బ్రహ్మ, దీప: సర్వతమో పహా: దీపేన సాధ్యతే సర్వం సందయదీప్ నమోస్తుతి, అని అన్నారు. దీప కాంతి అంధకారాన్ని ప్రాలదోలుతుందని, దీపం అంటే భగవంతుడితో సమానమని అన్నారు. అనంతరం మహిళా భక్తుల చేత మహా నైవేద్యం ప్రసాద వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ కాంప్లెక్స్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బద్దం లింగారెడ్డి, మస్రం యాదగిరి, గోలి యాదగిరి, విష్ణు, మల్లేష్, గోశిక పాండు, గోశిక స్వామి,లక్ష్మయ్య, సత్యనారాయణ, జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# 102 అమ్మఒడి సేవలు
# అద్భుతం గర్భిణీ స్త్రీలకు వరం

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:తెలంగాణ రాష్ట్రంలో గర్భిణీ స్త్రీలకు అండగా నిలుస్తున్న 102 అమ్మఒడి సేవలు అద్భుతంగా పనిచేస్తున్నాయని ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. 2017లో ప్రారంభమైన ఈ సేవ ఇప్పటివరకు వేలాది మంది గర్భిణీ స్త్రీలకు మేలు చేసింది.ఒకప్పుడు 102 సర్వీస్ లేకుండా ప్రైవేట్ వాహనాలను ఆధారపడి ఇబ్బందులు పడిన గర్భిణీ స్త్రీలు, ఇప్పుడు ఈ సేవతో సురక్షితంగా, సౌకర్యంగా ఆసుపత్రులకు చేరుకుంటున్నారు. ప్రతినెలా మారుమూల గ్రామాల నుండి హైయర్ సెంటర్లకు తీసుకువెళ్ళి చెకప్ చేయించి తిరిగి ఇంటివద్దకు చేర్చే విధానం పేద కుటుంబాలకు వరంగా మారింది.ఉదయం పీహెచ్సీ, సిహెచ్ హాస్పిటల్స్‌కి సురక్షితంగా తీసుకువెళ్ళే ఈ వాహనాలు, మధ్యాహ్నం నుంచి డిశ్చార్జ్ అయిన తల్లి బిడ్డను ఎక్కడికైనా ఉచితంగా ఇంటికి చేర్చడంలోనూ ముందుంటున్నాయి. రాత్రివేళల్లో కూడా 24 గంటలు సేవలు అందుబాటులో ఉండటం గమనార్హం.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి మంద శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలు ఈ సేవలను మరింతగా వినియోగించుకోవాలి అని సూచించారు. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీర్ హనుమకొండ జిల్లా అమ్మఒడి సేవలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు.



# ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలి .

సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట సెప్టెంబర్ 4 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం 18వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి, ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు రాగుల రమేష్ డిమాండ్ చేశారు. గురువారం శాయంపేట మండల కేంద్రంలోనీ ప్రభుత్వ ఆసుపత్రి లో మామిడి రమాదేవి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా రాగుల రమేష్ పాల్గొని అనంతరం మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం 18 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని,ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ,ఏఎన్సిల టార్గెట్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, పారితోషకంలో లేని పనులను ఆశాలతో చేయించరాదని కోరారు కేంద్ర ప్రభుత్వం పెంచిన పారితోష్కాలను యధావిధిగా రాష్ట్ర ప్రభుత్వం ఆశలకు ఇవ్వాలని రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశాల చేత వెట్టిచాకిరి చేపిస్తూ వారి శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. నెలనెల వేతనాలు సక్రమంగా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. ఆశాలపై పరిభారాన్ని తగ్గించాలని ఆయన కోరారు.బి ఆర్ టి యు నుండి సిఐటియు లో చేరిక శాయంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనీ 37 మంది ఆశా లూ రాగుల రమేష్ సమక్షంలో సిఐటియు లో చేరారు ఈ కార్యక్రమంలో మారపెల్లి కవిత, కోగిలి సృజన, పెంబర్తి నీల, అంకేశ్వరపు రజిత, కోగిలి స్రవంతి ల తో పాటు ఆశా లు పాల్గొన్నారు..

# ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం వంగవీడు గ్రామంలో స్థానిక అయ్యప్ప సెంటర్ నందు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల పద్మావతి - వీరారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ అన్ని దానల్లో కెల్లా అన్నదానం ముఖ్యమైనదనదని



అన్నారు. సర్వ విఘ్నాలను తొలగించే గణనాథుని ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరారు.తొలుత వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ నిర్వహించిన పూజలో కమిటీ సభ్యులతో కలిసి పాల్గొని పూజలు నిర్వహించారు.విఘ్నేశ్వరుని అనుగ్రహంతో ప్రజలందరికీ సకల శుభాలు కలుగాలని విజయాలు సిద్ధించాలని గణనాథున్ని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పంది మహేష్ మూడ్ గోపి మూడ్ జస్వంత్ మట్ట చిన్న గోపి మట్ట పెద్ద గోపి గుడిద స్వామి పంది సురేష్ మూడ్ తరుణ్ సాయి గుడిద శశి గుడిద హనుమాన్, పి రామకృష్ణ,గణేష్ ఆంజనేయులు,పి మురళి, ఆధ్వర్యంలో సాయంత్రం మేళ తాళాలతో డీజే పాటలతో టపాసులు పేల్చుకుంటూ ఆనంద ఉత్సాహాల నడుమ నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# చందన పాఠశాలలో గురుపూజోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల్ మండల కేంద్రంలోని చందన పాఠశాలలో గురుపూజోత్సవం సందర్భంగా, గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి, అనంతరం విద్యార్థినీ విద్యార్థుల చేత గురువులందరికీ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి అవ్వరు రామేశ్వరి మాట్లాడుతూ గురువంటే జ్ఞానం అని అంధకార చీకటిని పారదోలి జ్ఞానం అనే వెలుగును ప్రసాదించే మార్గదర్శిని సమసమాజ నిర్మాతలు ఉపాధ్యాయుల నీ పలకచేత బట్టి బుడిబుడి అడుగులతో బడి బాట పట్టిన బుడతలకు విద్యాబుద్ధులు నేర్పి, గమ్యానికి బాటలు వేసే మహా నీయులు ఉపాధ్యాయులని, ప్రతి ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి తత్వవేత్తగా, మొదటి ఉపరాష్ట్రపతిగా రెండవ రాష్ట్రపతిగా, రాజకీయవేత్తగా ఎన్నో సేవలు అందించారని ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని ఆయన మేధాశక్తికి మహాత్మా గాంధీ సైతం నేను అర్జునుడిని అని రాధాకృష్ణన్ కృష్ణుడని చెప్పేవారట కాబట్టి విద్యారంగంలో విశేషణ పాత్ర వహించి భావితరానికి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ప్రతి రంగంలో అభివృద్ధి చెంది విజయాలు పొందేలా చేయగల గొప్ప అవకాశం ఉపాధ్యాయులకు దక్కిందని ఈ సదవకాశాన్ని వినియోగించి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు నవ,సమ సమాజ నిర్మాణంలో తనదైన పాత్ర పోషించాలని, గురువులు చెప్పే ప్రతి ఒక మాట తూచా తప్పకుండా పాటించాలని అది కేవలం విద్యార్థుల విజయ బంగారు భవితకు నాంది అని పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే స్వప్న,పద్మ,జి స్వప్న, అర్చన, కవిత, జగదీశ్వరి, దీప, లావణ్య, ఉషారాణి, తేజశ్రీ,సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటిన సిడిఎంఏ జాయింట్ డైరెక్టర్ నారాయణ రావు మున్సిపల్ కమిషనర్ వెంకట్రాం రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ 100,రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 20,వార్డు ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులతో కలిసి సిడీ ఎం ఏ జాయింట్ డైరెక్టర్ నారాయణ రావు మరియు మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి మొక్కలు నాటడం జరిగినది.వృక్షో రక్షతి రక్షితహ వృక్షాన్ని మనము రక్షిస్తే.. వృక్షాలు మనల్ని కాపాడతాయని అన్నారు.పర్యావరణ పరిరక్షణ ప్రక్రియలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అన్నారు.విద్యార్థులలో ప్లాస్టిక్ నిషేధం గురించి వారిలో ఉన్న అవగాహనని గుర్తించారు. కరువుకాలం సంభవిస్తుందంటే వృక్షాలను పెంచకపోవడం వలన కరువు అనేది ఏర్పడుతున్నది అని అన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు నాటడమే కాకుండా పెంచి పెద్ద చేసే బాధ్యత తీసుకోవాలని గుర్తు చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయములో వార్డు ఆఫీసర్లకు బిల్ కలెక్టర్లకు ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో సీడీఎంఏ జేడి నారాయణ రావు మాట్లాడుతూ.ప్రాపర్టీ టాక్స్, ట్రేడ్ లైన్స్, వాటర్ టాక్స్, గురించి సంబంధించిన అధికారులతో ఆర్ పి లతో సమావేశంలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంజయ్య, ఎస్ ఐ హనుమాన్ ప్రసాద్ ఈ ఈ రేణు కుమార్, జవాన్ నరసింహ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీకగా లడ్డు పాట పాడిన ముస్లిం సోదరుడు

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:04 నల్గొండ జిల్లా మిర్యాలగూడ శెట్టిపాలెం గ్రామానికి చెందిన షేక్ సలీం అనే వ్యక్తి చత్రపతి శివాజీ కమిటి ఆధ్వర్యంలో లడ్డువేలం పాట వేయడం జరిగింది వేలం పాటలో ముస్లిం సోదరుడు షేక్ సలీం 29900 రూపాయలకు లడ్డు దక్కించుకున్నాడు



## ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన సిటీ స్కాన్ సెంటర్ ను
# ప్రారంభించిన గౌరవ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 04 సెప్టెంబర్ 2025.నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రి మెడికల్ కాలేజీలో, నూతన సిటీ స్కాన్ సెంటర్ ను నర్సంపేట శాసనసభ సభ్యులు దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ, సిటీ స్కాన్ సేవలను నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మన రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం అందిస్తుందని, ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు ఉంటాయని, ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, ఆర్డీవో ఉమారాణి , ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ మోహన్ దాస్ కిషన్, మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ప్రభుత్వ డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# రాజకీయ లబ్ధి కోసమే మాజీ ఎమ్మెల్యే ధర్నా డ్రామా..

రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దు ప్రభుత్వం అండగా ఉంటుందికాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డిప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట సెప్టెంబర్ 4 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోనిగత ప్రభుత్వంలో వరి వేస్తే.. ఉరే... అన్న బీఆర్ఎస్ నాయకులు నేడు రైతు సమస్యలపై మాట్లాడడం సిగ్గుచేటని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ మండల



నాయకులతో కలిసి బుచ్చిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అంతర్జాతీయ సమస్యలు, నానో యూరియా వాడకం కోసం యూరియా కొరత ఏర్పడిందని తెలిపారు. కానీ రాజకీయ లబ్ధి పొందడం కోసం రైతులను అడ్డుపెట్టుకోవడం సమంజసం కాదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అని హితవు పలికారు. తాలు,తేమ పేరుతో దోచుకోవడంతో పాటు రైతులపై అక్రమ కేసులు పెట్టించిన హీన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదే అని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో శాయంపేట పిఎసిఎస్ లో లక్షల్లో జరిగిన అవినీతి జరిగిందని అధికారులు నోటీసులు ఇచ్చారు. ధర్నా పేరుతో వెంకటరమణారెడ్డి డ్రామాలు చేసి, ఇష్టాను రీతిగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. గత సీజన్ లో మండలంలో వెయ్యి టన్నుల యూరియా పంపిణీ చేస్తే ఈ సీజన్లో ఇప్పటికే సుమారు 13 వందల టన్నుల యూరియా పంపిణీ జరిగిందని చెప్పారు. పెద్ద రైతులు యూరియా బస్తాలు నిల్వ చేయడం వల్ల చిన్న, సన్నకారు రైతులకు బస్తాల కొరత ఏర్పడుతుందని, నిల్వ చేయకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం రుణమాఫీ చేసి ,సన్నవడ్లకు బోనస్ ఇచ్చిందని గుర్తు చేశారు. తమ ఉనికిని చాటుకోవడానికి బిఆర్ఎస్ నాయకులు చెప్పే మాటలు నమ్మొద్దని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చల్లా చక్రపాణి, మారేపల్లి రవీందర్ ,చిందం రవి, వైనాల కుమారస్వామి, నిమ్మల రమేష్, అబ్బు ప్రకాష్ రెడ్డి ,శానం కుమారస్వామి,రాజకుమార్ ,రాజు మార్కండేయ, శంకర్, రమేష్, చంద్రయ్య, బాసని రవి, భాస్కర్, శంకరాచారి ,కటయ్య, సాదు నాగరాజు, రాము, కుమారస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# బొజెర్వు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 04 సెప్టెంబర్ 2025.చెన్నారావుపేట మండలం ,బొజెర్వు గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు రవీందర్ సార్, ఉపాధ్యాయులు విజేందర్ రావు, పరమేశ్వర్ ,రాజు రమేష్ ,శ్వేతా శ్రీ కలిసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు పూలదండలతో సన్మానం చేశారు.ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చక్కని విద్యా బుద్ధులు నేర్పడం తమకు దేవుడిచ్చిన వరంగా భావిస్తా మని తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నల్లగొండ జిల్లా కబడ్డీ క్రీడా కారుడి చరిత్రే అర్జున్ చక్రవర్తి చిత్రం

– సూర్యాపేటలో సూర్యాపేట జిల్లా డైరెక్టర్ నిర్మించిన అర్జున్ చక్రవర్తి చిత్రం తొలి ప్రదర్శన– అభిమానులను అభిప్రాయాలు అడిగి తెలుసుకున్న డైరెక్టర్ విక్రాంత్ రుద్ర– చాలా బాగుందంటూ కితాబిచ్చిన అభిమానులు– పేటలో అర్జున్ చక్రవర్తి చిత్ర యూనిట్ సందడి ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 4) సూర్యాపేట: నల్లగొండ జిల్లాకు చెందిన కబడ్డీ క్రీడాకారుడు అర్జున్ చక్రవర్తి చరిత్రను ఆధారంగా చేసుకొని సూర్యాపేట జిల్లా మోతె మండలం ఉర్లుగొండగ్రామానికి చెందిన డైరెక్టర్ చామకూరి విక్రంత్ రుద్ర నిర్మించిన అర్జున్ చక్రవర్తి చిత్రం గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తిరుమల మల్టీప్లెక్స్ లో ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సినిమా ప్రదర్శన ముగిసిన అనంతరం చిత్ర డైరెక్టర్ చామకూరి విక్రాంత్ రుద్ర థియేటర్ కు వచ్చి అభిమానులతో తన అనుభవాలు పంచుకొని సినిమాపై అభిమానుల అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. తాను ఈ చిత్రం తీసేందుకు 9సంవత్సరాలు కష్టపడ్డానని ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి నేడు ఈ చిత్రం విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ చిత్రం డైరెక్టర్గా తనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని ఇప్పటికే ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా 250 థియేటర్లలో ప్రదర్శించబడుతున్న చిత్రానికి ప్రేక్షకుల నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు. ఈ జిల్లాకు చెందిన వాడిగా మొదట మీ నుంచి సినిమా విశేషాలు తెలుసుకునేందుకు మీ మద్యకు వచ్చానని చెప్పారు. ఈ చిత్రంలో హీరోగా విజయరామరాజు, హీరోయిన్గా సిజారోజ్ లు నటించారని శ్రీనిగవ్వల లిరిక్స్ అందించినట్లు పేర్కొన్నారు. అనంతరం అభిమానులు మాట్లాడుతూ తమ జిల్లాకు చెందిన డైరెక్టర్ విక్రాంత్ రుద్ర 2015లో ఐటి ఉద్యోగం 15లక్షల ప్యాకేజీ వదిలేసుకొని ఇంత మంచి చిత్రం తీయడం ఆనందంగా ఉందన్నారు. సినిమా ఆద్యాంతం ఎంతో ఆసక్తికరంగా కబడ్డీ క్రీడా నేపథ్యంలో సాగిన సినిమా ఏక్కడ ఎంత మాత్రం బోర్ కొట్టలేదన్నారు. ఈ సినిమా ఖచ్చితంగా ప్రేక్షకాదరణ పొందుతున్న దని ఓ కబడ్డీ క్రీడాకారున్ని ప్రపంచానికి పరిచయం చేసేందుకు చేసిన విక్రాంత్ రుద్ర చేసిన ప్రయత్నం అద్భుతమన్నారు. అనంతరం థీయోటర్ వద్ద అభిమానులు టపాసులు పేల్చీ కేక్ కట్ చేసి సినిమా విజయాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ విక్రాంత్ రుద్ర తల్లిదండ్రులు చామకూరి ఉప్పయ్య సీతమ్మ, సోదరుడు నరేష్, జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాంపాటి రాధాకృష్ణ, రిటైర్డ్ టీచర్ ఖమ్మంపాటి యాదగిరి, చిత్ర యూనిట్ తో పాటు పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.





# రాజీవ్ నగర్ కాలనీలో ఘనంగా వనమహోత్సవం ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్అనిత యాదిగిరి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని13"వ డివిజన్ నందు రాజీవ్ నగర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ లో నందు వన మహోత్సవ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ శ్రీ దానగళ్ళ అనిత యాదగిరి పాల్గొని రాజీవ్ నగర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ దగ్గరలో చెట్ల పంపిణీ చేయడం జరిగినది. అనంతరం దాన గళ్ళ అనిత యాదగిరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెట్టు నాటడం అనేది ప్రతి ఇంట్లో పుట్టినరోజు సందర్భంగా గాని ,ఇంట్లో ఏ మంచి కార్యక్రమం జరిగినా కూడా చెట్లు నాటడం అనేది ఒక కార్యక్రమంగా నిర్వహించడం అనేది జరిగితే పెరుగుతున్న నాగరికరణ వ్యవస్థకు కాలుష్యం నుండి మనల్ని మనం రక్షించుకున్న వాళ్ళం అవుతాం. కావున ప్రతి ఒక్కరు ఒక్క చెట్టు నాటవల్సిందే. ఇంకా ఈ కార్యక్రమంలోరాజీవ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ దానగళ్ళ యాదగిరి,13 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు గోపు రాములు ,ఇందిరమ్మ కమిటీ మెంబర్లు గోపు పద్మ,హేమా రాణి,13వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు గడ్డి పద్మ, కాలనీ సెక్రటరీ శారద,13వ వార్డు ఇన్చార్జ్ కమలాకర్ ,జరిగే శ్రీను కాలనీ యూత్ సభ్యులు మహిళలు పెద్దలు వివిధ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది



# సిఎస్ఐ పాఠశాలలో ముందస్తుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట సెప్టెంబర్ 5 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కాట్రపల్లి గ్రామంలోని సి యస్ ఐ బి జె యం ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ జూన్ చేరియన్ పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలను ప్రారంబించచారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గురువులను ఎప్పుడూ గౌరవించుకోవాలని, వారి త్యాగ పూరితమైన బోధలను అనుసరించి మంచి జ్ఞానవంతులుగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమములో పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులను సన్మానించారు ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు రాజునాయక్, రాజన్న, బిజయ్, సామెల్, ప్రవళిక, శైలజ, ఉమ, శృతి, జెస్విన్, లిబి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలను దర్శించుకున్న కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రపురం సెప్టెంబర్ 4,పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం డివిజన్ లో ఉన్న శ్రీనివాస్ నగర్ కాలనీ,మయూరి నగర్,కనుకుంట,సాయి నగర్ కాలనీ,అమీన్పూర్,భారతి నగర్ లో ఉన్న ఓల్డ్ ఎంఐజి,న్యూ ఎంఐజి,బండ్లగూడ,ఇస్నాపూర్ లో గణపతి నవరాత్రుల సందర్భంగా వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని,గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి వినాయక ఆశీస్సులు పొందిన రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్.





# నియోజకవర్గంలో యూరియా సరఫరాపై మరోసారి ఎమ్మెల్యే దొంతి సమీక్షా సమావేశం.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 04 సెప్టెంబర్ 2025.పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి ,ఇతర జిల్లా అధికారులునర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి , జిల్లా కలెక్టర్ తో కలిసి యూరియా సరఫరాపై, జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత సంవత్సరం తో పోలిస్తే, ఈ సంవత్సరం యూరియా ఎక్కువగానే ఉందని అన్నారు.ఒకటి రెండు చోట్ల సరఫరా కొద్దిగా ఆలస్యమైతే దాన్ని ప్రతిపక్షాలు కావాలని రాద్ధాంతం చేస్తున్నాయని,యూరియా సరఫరా స్వల్పంగా తక్కువగా ఉన్న మండలాల్లో వెంటనే సరఫరా చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు.ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు సరఫరా కేంద్రాలు, ఫెర్టిలైజర్ సెంటర్ల వద్దఉండి పకడ్బందీగా సరఫరా చేస్తున్నారని,,మరింత పకడ్బందీగా సరఫరా చేయాలని, అధికారులను ఆదేశించారు. రైతుల వ్యవసాయ విస్తీర్ణం బట్టి యూరియా అందించాలని అన్నారు .ఈ సంవత్సరం మొక్కజొన్న పంట సాగు నియోజకవర్గంలో గణనీయంగా పెరిగిందని, దాదాపు 9 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు పెరిగిందని , మొక్కజొన్న పంటలకు కూడా సరిపడా యూరియా అందించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో డీఏఓ అనురాధ, ఆర్డీఓ ఉమారాణి,డీసీఓ నీరజ ఇతర జిల్లా అధికారులు, తహసీల్దార్లు,మండల వ్యవసాయ అధికారులు, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్,పీఏసీ యస్ చైర్మెన్ రమణా రెడ్డి పాల్గొన్నారు.

# టీజీబీ బ్యాంకు మేనేజర్ సత్తిష్ కు ఘన సన్మానం



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో మేనేజర్ గా పనిచేసి ప్రమోషన్ పై బదిలీగా వెళుతున్న సందర్భంగా సత్తిష్ కు మండల టీజీబి సీఎస్పి బృందం అదేవిధంగా రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్,క్యాషియర్ మధు,మీనా మహిళ సమైక్య బృందం,సీసీ మంజుల వెంకట్, నర్సిములు,గణేష్,శేఖర్, ఆంజనేయులు,బ్యాంకు వినియోగదారులు,తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ కార్డుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 04 సెప్టెంబర్ 2025. చెన్నారావుపేట మండలంలో , నూతన రేషన్ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల కార్యదర్శి భూక్య మోహన్ నాయక్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డులను రోజు మండలంలోని మాణిక్యం తండా లో , రేషన్ కార్డు లబ్ధిదారులకు అందించారు.మాణిక్యం తండాలో రేషన్ కార్డులు మంజూరు చేసారని ఈ రోజు పంపిణి సందర్భంగా మండల కాంగ్రెస్ కార్యదర్శి మోహాన్ నాయక్ అన్నారు..ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి రుణపడి ఉంటామని, ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి భూక్య మోహన్ నాయక్ మాట్లాడుతూ ,గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా జాప్యం చేసిందని, మాయ మాటలు చెప్పి మోసం చేసిందని ,కొత్త రేషన్ కార్డులు జారీలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఎంతో మంది అర్హులైన కుటుంబాలు ప్రభుత్వ పథకాలకు అర్హులు కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం లో రేషన్ కార్డులు రావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, నూతన రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, కార్డులకు కుటుంబ సభ్యులను కొత్తగా యాడ్ చేసి మంజూరి ఇచ్చారని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య నర్సు నాయక్, యువజన కాంగ్రెస్ నాయకుడు సుమన్ నాయక్ , మాజీ వార్డు సభ్యులు ప్రశాంత్ , అనిల్ ,కొమరయ్య , భాస్కర్ ,రంజాన్, మీరన్న ,మాజీ వార్డు సభ్యులు , కార్యదర్శి రంజిత్ కుమార్ , వాలు ,బాదావత్తు రవీందర్ , చిన్నయ్య డీలర్ సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.



# నీరుకుళ్ళ జెడ్ పి ఎస్ ఎస్ లో విద్యార్థులకుయూనిఫామ్స్అందజేత

ప్రజా గొంతుక ప్రతినిధి /ఆత్మకూర్ సెప్టెంబర్ 4 :హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుల్లా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో టీచర్స్ డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు గణిత ఉపాధ్యాయుడు రమేష్ మిత్రుడైన ఎన్నారై వెంకటరమణారెడ్డి, పాఠశాల విద్యార్థుల కోసం యూనిఫామ్ లను అందించి, విద్యార్థుల సంతోషాన్ని పెంపొందించారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ నిర్మల లక్ష్మి, ఉపాధ్యాయులు సుకన్య, పుష్ప, దయామతి, దహగం రమేష్, సంజీవ్, కోటి సురేష్, రాములు, భాగ్యలక్ష్మి, సునీత పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఈ సేవకు కృతజ్ఞతలు తెలిపారు.



# పూజా కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ చేనేత సహకార సంఘం డైరెక్టర్.......గడ్డం రమణయ్య

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:04నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ ఎస్సీ కాలనీ మూడో వార్డు అంబేద్కర్ యూత్అద్వర్యంలో నిర్వహించినటువంటి గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో బాగ%శీ%గానేడు కమిటీ ఆహ్వాన మేరకు,మిర్యాలగూడ చేనేత సహకార సంఘం డైరెక్టర్ గడ్డం రమణయ్య ప్రత్యేక పూజా నిర్వహించారు.అనంతరం కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మద్దిమడుగు మార్కు మహేష్ అనిల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం5 సెప్టెంబర్2025

# వీధి కుక్కల నియంత్రణ రేబిస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:04హాలియా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో, కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో "వీధి కుక్కల నియంత్రణ మరియు రేబిస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం" నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రామదుర్గారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ పౌరులు వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుంపులుగా తిరిగే కుక్కలు ప్రమాదకరమై ఉండే అవకాశం ఉండేందున ఒంటరిగా వెళ్లకూడదని, ఇంట్లో పెంచే కుక్కలను నిర్లక్ష్యంగా బయటకు వదిలిపెట్టకుండా యజమాని పర్యవేక్షణలోనే బయటకు తీసుకువెళ్ళాలని తెలిపారు.అదనంగా ఆయన మాట్లాడుతూ, రేబిస్ వ్యాధి ప్రాణాంతకమని, వీధి కుక్కల నుండి ఈ వ్యాధి వ్యాప్తి చెందే అవకాశాలు అధికంగా ఉంటాయని, కాబట్టి కుక్క కాటు జరిగిన పక్షంలో 24 గంటలలోపు తప్పనిసరిగా రేబిస్ ఇంజెక్షన్ వేయించుకోవాలని సూచించారు. పట్టణంలో



శునకాల నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేసేందుకు మున్సిపాలిటీ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని కూడా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో , స్కూల్ ప్రిన్సిపాల్ స్కూల్ టీచింగ్ స్టాఫ్ మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్, రవికుమార్ ,మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు రేబిస్ వ్యాధి నివారణ చర్యలు, శునకాల నియంత్రణ పద్ధతులు, పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించబడింది.మున్సిపల్ కమిషనర్ ఈ సందర్భంగా విద్యార్థులను వీధిలో తిరిగేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# మతిస్థిమితం లేని వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగింత

ప్రజా గొంతుక ప్రతినిధి / ఆత్మకూర్ సెప్టెంబర్ 4 :హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని గుడప్పాడ్ పరిసర ప్రాంతంలో తిరుగుతున్న మతిస్థిమితం లేని వ్యక్తిని ఆత్మకూరు పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన ఆత్మకూరు మండలం లో జరిగింది. వివరాలకు వెళితే మండలంలోని గూడెప్పాడ్ పరిసర ప్రాంతంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే ఆత్మకూరు పోలీసులు అతనిని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి అతని విచారించగా ఎలాంటి సమాధానం చెప్పకపోవడంతో అతడు వేసుకున్న టీ షర్ట్ పై అతని పేరు అతని ఫోన్ నెంబర్ ఉండడంతో ఆత్మకూరు పోలీసులు అట్టి ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయగా వారి కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ కువచ్చి అతని పేరు అక్రమ్ షేక్ అతడి నివాస ప్రాంతం హైదరాబాద్ గా తెలపగా అతను కొద్ది రోజులుగా మతిస్థిమితం లేకుండా ఎక్కడ పడితే అక్కడ తిరుగుతున్నాడు అని చెప్పగా ఆ వ్యక్తిని పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పజెప్పడం జరిగిందని ఆత్మకూర్ సిఐ సంతోష్ కుమార్ తెలిపారు.



# మద్దూరులో అట్టహాసంగా 69వ ఎస్.జి.ఎఫ్ క్రీడలు ముగింపు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:04:: మద్దూరు న్యూస్::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల నందు గత మూడు రోజులుగా జరుగుతున్నటువంటి 69వ ఎస్.జి.ఎఫ్ ఆటలలో ఓరహొరిగా సాగినటువంటి ఈ క్రీడలలో గెలిచిన విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మద్దూరు మండల ఎంపీడీవో ఎస్ రామ్మోహన్, క్రీడాకారులను ఉద్దేశించి గెలుపోటములు సహజంగ సమానంగా తీసుకోవాలని వారు తెలియజేశారు. మరియు మండల ఎం.ఈ.ఓ వరదరాజులు మాట్లాడుతూ, చదువు ఆటలు సరి సమానంగా తీసుకోవాలని, ఆటల్లో బాగా రాణించి మన మద్దూరు మండలానికి జిల్లాలో మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర,జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో బహుమతుల దాతలుగా, మద్దూరు ఎస్సై, మరియు ఎం.ఆర్.ఓ లు ఇవ్వడం చాలా గొప్ప విషయమన్నారు. అలాగే ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ నరేందర్ రెడ్డి మాట్లాడుతు, మూడు రోజులు హై స్కూల్లో పండుగ వాతావరణం చోటు చేసుకుందని వారు తెలియజేశారు. అదేవిధంగా ఇంచార్జి భాకీ చంద్ర బాను, మరియు ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ మహమ్మద్ ఇంతియాజ్ హుస్సేన్ మాట్లాడుతూ, మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనపరిచిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రఫత్ ఉమర్, దామెర ప్రేమ్ కుమార్, స్రవంతి, తదితర పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు అని, మద్దూరు మండల ఎం.ఈ.ఓ ఒక ప్రకటన తెలియజేశారు.




# ఎమ్మార్పీఎస్ వరంగల్ మండలశాఖ అధ్యక్షులుగా కన్నబోయిన ప్రమోద్ కుమార్ మాదిగ ఎన్నిక

ప్రజా గొంతుక ప్రతినిధి /వరంగల్ / శాయంపేట / సెప్టెంబర్ 4 : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా మండల కేంద్రాలలోని నూతన మండల శాఖలు నిర్మాణంలోని భాగంగా గురువారం, వరంగల్ మండల కేంద్రం లోని కాశిబుగ్గ లక్ష్మి పురం కమ్యూనిటీ హాల్ లో వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశంలో జరిగిన, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ అధ్యక్షతన, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి, వంగూరి ఆనందరావు మాదిగ విచ్చేశారు,అనంతరం వారి సమక్షంలో ఎమ్మార్పీఎస్ నూతన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కన్నబోయిన ప్రమోద్ కుమార్ మాదిగ ను ఎన్నుకోవడం జరిగింది,ఈ సందర్భంగా నూతన మండల శాఖ అధ్యక్షులుగా ఎన్నికైన కన్నబోయిన ప్రమోద్ కుమార్ మాదిగ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ కోసం మన్యశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించే పోరాటాల్లో భాగస్వామ్యమై. మాదిగ జాతి హక్కులకై కృషి చేస్తున్న సందర్భంగా రాష్ట్ర జిల్లా నాయకత్వం గుర్తిఃచి ఈ మండల బాధ్యతలను ఇచ్చారు అదేవిధంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తన జీవితాన్ని మాదిగ సమాజం కోసం అంకితం చేశాడని ఆయన పోరాట ఉద్యమ ఫలితమే ఈరోజు ఏబిసిడి వర్గీకరణ జరిగిందని ఈ వర్గీకరణ ఎస్సీలుగా పిలవబడే 59 ఉప కులాలకు వర్తిస్తుందని తెలిపారు, ఎమ్మార్పీఎస్ మండల బాధ్యతలు ఇచ్చినందుకు ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లన్న మాదిగ, విహెచ్పిఎస్ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి చంద్రశేఖర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ 21వ డివిజన్ అధ్యక్షుడు ఐత చంద్రమౌళి మాదిగ, ఎమ్మార్పీఎస్ 13వ డివిజన్ ఉపాధ్యక్షులు దౌడు భాస్కర్ మాదిగ, జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని దానాల్లో అన్నదానం గొప్పది

ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 4) సూర్యాపేట: అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నారు.జిల్లా కేంద్రంలో సూర్య టవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్



నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా గణేష్ నవరాత్రుల ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మంత్రాల పద్మ, అన్నెపర్తి రాణి, గోనె విజయమ్మ, ఎస్.కె నూర్జహాన్, సరస్వతి బాలాదేవి పుష్పలత ఆరుణ, సువర్ణ, విజయ, రామ్ రెడ్డి, మిశ్రా, ఈశ్వర్, అంజయ్య, ఉపేందర్, సాయి, తదితరులు పాల్గొన్నారు

# దేవాలయాల అభివృద్ధి ప్రత్యేక కృషి..

శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాపరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామంలోని శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి వారిని పరిగి ఎమ్మెల్యే,డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి దర్శించుకున్నారు.ఈ



సందర్భంగా మాట్లాడుతూ దేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం,ఆలయంలో అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయడం,భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే ఐఎఫ్సి కృష్ణ,సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.దేవాలయం అభివృద్ధి ద్వారా ప్రాంతీయ ప్రజలకు ఆధ్యాత్మిక శోభ పెంపొందించడంతో పాటు,పర్యాటక అవకాశాలు కూడా విస్తరించనున్నాయని ఎమ్మెల్యే అన్నారు.రెండు బండల నడుమ రూప్ వే మరియు విశ్రాంత భవనాలు 100 కోట్లతో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉట్కూరు శేఖర్ రెడ్డిసేవలుఎనలేనివి

జిల్లా ఫారెస్ట్ అధికారి... రాజశేఖర్ నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:04 నల్లగొండ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఉట్కూరు శేఖర్ రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అటవీశాఖ లో వివిధ హోదాలలో 35 సంవత్సరాలుగా పనిచేసే




ఎంతోమంది అధికారులు ప్రజాప్రతినిధుల మన్ననలు పొందారని, శాఖలో ఉన్న సిబ్బంది ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి శ్రీదేవి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శివరాం రెడ్డి, చండూరు సిఐ ఆదిరెడ్డి, రిటైర్డ్ డిఎఫ్ఓ సుదర్శన్ రెడ్డి, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్లు నాగభూషణం బాచిరెడ్డి, వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కుటుంబ సభ్యులు ఉట్కూరు భూపతి రెడ్డి,వంగాల అనిల్ రెడ్డి, వంగాల రమేష్ రెడ్డి,మోతే వెంకట్ రెడ్డి, రేగట్టే శ్రీనివాస్ రెడ్డి, వంగాల నవీన్ రెడ్డి, మోతె వెంకట్ రెడ్డి, లంకల యాదగిరి రెడ్డి,రిటైర్డ్ ఎస్ఐ సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో

# గౌడ్ సంఘ భవనం మంజూరి

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్ చిన్న కొండూరు గ్రామంలో స్థానిక మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నూతన గౌడ సంఘ భవనం నకు10 లక్షల రూపాయల వ్యయంతో మంజూరు చేయడం జరిగింది. చౌటుప్పల్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ మరియు మర్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి బోయ దేవేందర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య



చిన్న కొండూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్క కిషన్ మండల ప్రధాన కార్యదర్శి దోర్నాల శ్రీనువాస్ మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు మరియు మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు గౌడ సంఘం అధ్యక్షులు జంగయ్య గౌడ్ మరియు ఎరుకల బురయ్య ఎరుకల స్వామి గౌడ్ రాందాస్ గౌడ్ చెరుకు వీరయ్య జంగయ్య బుచ్చయ్య పూజారి నరసింహ స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితర నాయకులు మునుగొడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగొపాల్ రెడ్డికి కృత్ణతలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# అవయవ దానం చేద్దాం - జీవన ప్ర'దాత'లమవుదాం.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజుసదాశయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో, జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సదస్సు కార్యక్రమం జమ్మికుంట పట్టణంలోని కార్తికేయ ఐటిఐ కళాశాలలో చైర్మన్ లెంకలపెల్లి శరత్ సమక్షంలో, ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు నరహరి గురూజీ విద్యార్థులకు అవయవ దానం గూర్చి అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం, ఈ కార్యక్రమంలో లెంకలపల్లి శరత్ మరియు యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూబీ మన తనువు మట్టిలో కలిసిన మన అవయవాలతో ఇతరులకు పునర్జన్మను ఇవ్వడమే అవయవ దానం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. మరణం తర్వాత శరీరం దేనికి పనికిరాదని, కాల్చి వేస్తే బూడిద తప్ప ఏమీ రాదని, గుంతలో పూడిస్తే మట్టిపాలవుతుందని, అదే అవయవ దానం చేస్తే జీవితంలో మనం ఒక గొప్ప పని చేశామన్న సంతృప్తి ఈ రకంగా కలుగుతుందని అన్నారు.ఒకరి మరణాంతరం చేసే అవయవదానం మరొకరి ప్రాణాన్ని, ఓ కుటుంబాన్ని నిలబడుతుందని, మరణం తర్వాత కూడా జీవించగలిగేటటువంటి ఓ గొప్ప ప్రయత్నమే అవయవదానం అని కొనియాడారు. ఈ సందర్భంగా, ప్రపంచమే చీకటిగా బ్రతుకుతున్న చూపు లేని వారి కోసం, మా వంతుగా మా కళ్ళను దానం చేస్తామని తెలియజేశారు. తద్వారా ఇతరుల జీవితాలలో వెలుగులు నింపడమే కాకుండా మనం మరణించిన కూడా అవయవ దానం పొందిన వారిలో మాత్రం జీవించే ఉంటామని అన్నారు. అదే విధంగా, అవయవదానం చేయడానికి అందరూ ఐక్యతతో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలోబీ ఫౌండేషన్ సభ్యులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు, వంగల రమేష్, యాంసాని సందీప్ మరియు అధ్యాపక బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు102 సేవలు ఒక వరం

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన 102 అమ్మఒడి సేవలు రాష్ట్ర వ్యాప్తంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అండగా నిలుస్తున్నాయి. 2017లో ప్రారంభమైన ఈ సేవ ఇప్పటివరకు అనేకమంది ప్రయోజనం పొందేలా చేసింది.హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి మంద శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి గర్భిణీ స్త్రీ, బాలింతలు ఈ అద్భుతమైన అవకాశాన్ని



తప్పకుండా ఉపయోగించుకోవాలి. పుట్టిన శిశువులకు టీకాలు వేయించుకునేందుకు కూడా అమ్మఒడి వాహనాలను వినియోగించుకోవచ్చు అని తెలిపారు.జనవరి 25 నుండి ఆగస్టు 25 వరకు లబ్ధిదారులు (జిల్లా వారీగా)హనుమకొండ-1 : 804 ట్రిప్స్ %-% 2666 లబ్ధిదారులుహనుమకొండ-2 : 863 ట్రిప్స్ %-% 2206 లబ్ధిదారులుఆత్మకూరు, శాయంపేట : 869 ట్రిప్స్ %-% 2350 లబ్ధిదారులుధర్మసాగర్, వెలెయిర్ : 964 ట్రిప్స్ %-% 2908 లబ్ధిదారులువంగర, భీమదేవరపల్లి : 1002 ట్రిప్స్ %-% 2660 లబ్ధిదారులుకమలాపూర్, నడికుడ : 950 ట్రిప్స్ %-% 3102 లబ్ధిదారులుపార్కల్ : 941 ట్రిప్స్ %-% 2276 లబ్ధిదారులుఈ గణాంకాలు 102 సేవల ప్రభావాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. సుదూర ప్రాంతాల్లోని గర్భిణీ స్త్రీలు సైతం ఈ వాహనాల ద్వారా సురక్షితంగా ఆసుపత్రులకు చేరుకొని వైద్య సేవలు పొందుతున్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీర్ మాట్లాడుతూ, హనుమకొండ జిల్లా అమ్మఒడి సేవలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి" అని అభినందించారు

# సూపర్ స్టార్ ప్రిన్స్ మహేష్ ఫ్యాన్స్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తత్తరి రమేష్ బాబు అస్తమయం

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్): వరంగల్ కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన సూపర్ స్టార్ ప్రిన్స్ మహేష్ ఫ్యాన్స్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తత్తరి రమేష్ బాబు పరమపదించారు.సంపూర్ణ జీవనాన్ని కొనసాగించిన తత్తరి రమేష్ బాబు ఇటీవలనే అనారోగ్యం పాలై ఈరోజు పరమపదించారు.మంచికి మారుపేరు,సహనశీలి,మానవత్వ,పెద్దరికం మూర్తిభవించిన మహోన్నత వ్యక్తిగా చిరునవ్వుల పలకరింపుతో ఈ ప్రాంతంలోని అందరి హృదయాలలో సుస్థిర స్థానం పొందిన రమేష్ బాబు మరణం సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ పూలదండలు వేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపినారు.వరంగల్ జిల్లా మహేష్ ఫ్యాన్స్ భారీ ఎత్తున తరలివచ్చినారు.కాశిబుగ్గ ప్రాంత ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి శ్రద్ధాంజలి ఘటించారు.




# ఆరోగ్య సమస్యలతో వక్తి అత్మ హత్య

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 4 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండలం దట్నూరు గ్రామానికి చెందిన జక్కుల రాజయ్య తండ్రి మల్లయ్య 50 సంవత్సరాల వయస్సు యాదవ కులం చెందిన తనకు గల ఆరోగ్య సమస్యల కారణంగా పురుగులు మందు తాగి ఆత్మహత్య చేసుకోగ తన భార్య అయిన జక్కుల శంకరవ్వ యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేయనైనది అని ఎస్ ఐ ఎమ్ కృష్ణా సాగర్ రెడ్డి తెలిపారు



# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ .....అబ్బగొని కవిత

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:04నల్లగొండ పట్టణంలో ని బోయవాడ పాత భారత్ గ్యాస్ గోదాం వద్ద ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహం వద్ద చివరి రోజు సందర్భంగా మాజీ కౌన్సిలర్ అబ్బగోని కవిత ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 1000 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సాయి సిద్ధార్థ, మణిదీప్, సందీప్, వరుణ్, సాయి చరణ్, హేమంత్,కార్తీక్, లోహిత్, ఫణి,రాహుల్,సాయిరాం, వివేక్, వంశీ, సాయి, నివేద్, సుమంత్ శ్రీ వేన్, రామ్ చరణ్, లీల, చరణ్ మణిదీప్, జానకిరామ్, గిరి తదితరులు పాల్గొన్నారు



# తల్లితండ్రులకు తిండి కరువాయే, కొడుకులకు పోషణ బరువాయే

కష్టాల్లో తల్లిదండ్రులు... కనికరం లేని కొడుకులు తిండి పెట్టాలంటూ ఆర్డీవో కు ఫిర్యాదు ప్రజా గొంతుక/మల్యాలజగిత్యాల జిల్లా మాల్యాల మండలం లో గల పోచమ్మ వాడ కు చెందిన బాలె లక్ష్మి భాయ్,గంగాధర్ దంపతులకు వారి కొడుకులు పోషణ భాధ్యత పట్టించుకోవడం లేదని జగిత్యాల( ఆర్ డి ఓ )కు ఫిర్యాదు చేశారు.



పిర్యాదు అందుకున్న ఆర్ డి ఓ వృద్ధ దంపతులకు సీనియర్ సిటిజన్ మెయింటనెన్స్ అండ్ వెలఫేర్ చట్ట రీత్యా ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చూస్తామని, తల్లి తండ్రులను పట్టించుకోని వారి పిల్లలు ఎంతో మంది జైలు పాలు అయ్యారని, కౌన్సెలింగ్ తరువాత వారి వారసులు వారి తప్పులను తెలుసుకొని తల్లిదండ్రులను బాధ్యతాయుతంగా చూసుకున్న వారసులు ఎందరో ఉన్నారని ఓ సందర్భంలో తెలిపారు. ఈ ఫిర్యాదు ఇవ్వడానికి ఫిర్యాదుదారు వెంట జగిత్యాల మానవ హక్కుల సంస్థ ప్రతినిధి ఖాజా నయీముద్దీన్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ యూత్ గణనాయకుని వద్ద అన్నదాన కార్యక్రమం.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:04:: మద్దూరు న్యూస్::గణనాయకుని నవరాత్రి ఉత్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతున్న నేపథ్యంలో ఉత్సవాలలో భాగంగా 9వ రోజు గురువారం నాడు, మద్దూరు మండలం, గాగిల్లాపూర్ గ్రామంలో, భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ వినాయకుడి వద్ద, గ్రామ అర్చకులు ఆగచారి ప్రత్యేక పూజలు చేశారు, అనంతరం మండపం వద్ద, ఏలూరి కృష్ణ అంజమ్మ దంపతులు మరియు వారి కుమారుడు ఏలూరి కృష్ణబాబు అన్నదాతలుగా వ్యవహరించగ, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యూట్యూబ్ ఫోక్ సాంగ్ నటుడు అక్షిత్ మర్వెల్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వినాయక ఉత్సవాలు మతాలకు కులాలకు అతీతంగా నిర్వహించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండేటట్టు దీవించాలని వినాయకుడిని వేడుకున్నారు. సకల విఘ్నాలను తొలగించే దేవుడిగా దేవతలందరిలో తొలి పూజలు అందుకునే విఘ్నేశ్వరుడిగా, గణాలన్నింటికీ అధిపతి గణపతిగా గణనాథుడ్ని కొలుస్తారని, ప్రతి హిందువు గణేశుడిని భక్తి శ్రద్ధలతో పూజించాలని తెలియజేశారు. అదేవిధంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అన్నప్రసాదాన్ని స్వీకరించి, అన్నదానం చేసినటువంటి దాతలు ఎల్లకాలం చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, భగత్ సింగ్ యూత్ కమిటీ సభ్యులు గుంటిపల్లి నాగేష్, నారదాసు నవీన్, బొల్లు కర్ణాకర్, నారదాసు శ్రీకాంత్, నారదాసు శ్రీను, చింతల అజయ్, బసవరాజు అరవింద్, శ్రీరాముల రాకేష్, బింగి మల్లేష్, ప్రజా ప్రతినిదులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న మట్టమ్ అపర్ణ టీచర్ ఎస్జిటి అమదలగడ్డ కులకచర్ల. బెస్ట్ స్పెషల్ ఆఫీసర్ అవార్డు అందుకున్న కేజీబీవీ ఎస్ఓ దేవి కిషన్.సర్వేపల్లి రాధాకృష్ణ గారిని ప్రతి ఒక్క ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలి.కుల్కచర్ల మండల కేంద్రంలో పరిగి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి యువజన సంఘాల ఆధ్వర్యంలో కేజీబీవీ పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించారు. మండలంలో ఆంగ్ల బోధనలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న అపర్ణ టీచర్ ను సన్మానించడం జరిగింది.ఎక్కువ విద్యార్థులతో కేజీబీవీ పాఠశాల ఎస్ఓ దేవి కిషన్ స్పెషల్ ఆఫీసర్ అవార్డు అందుకోవడం జరిగింది.అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డీసీఎంఎస్ ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ గురువులని సన్మానించుకోవడం మన సాంప్రదాయం రేపటి విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే గురువు మరియు సమాజ మార్గదర్శకులు రేపు భవిష్యత్తు బాగుండాలంటే నేటి ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని తెలిపారు.అదేవిధంగా ఉపాధ్యాయులను సన్మానించుకోవడం,గౌరవించడం మన సాంప్రదాయమని కొనియాడారు.సర్వేపల్లి రాధాకృష్ణ గుర్తుచేస్తూ ఉపాధ్యాయుడు నుండి ఉప రాష్ట్రపతి వరకు ఎదిగి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన వ్యక్తి అలాంటి వ్యక్తిని అందరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దేవి కిషన్,కుల్కచర్ల మాజీ సర్పంచ్ జానకిరామ్,బిజెపి జిల్లా నాయకులు చంద్రలింగం,గాదె మైపాల్,బీజేవైఎం నాయకులు గడుసు మహిపాల్,అంతారం వెంకటేష్,మైత్రి యువజన సంఘం నాయకులు వెంకటేష్,నర్సింలు, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



# విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజ, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నిశాంత్‌రెడ్డి

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 4 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె గ్రామంలో మహంకాళి యూత్ సభ్యుల విఘ్నేశ్వరుడుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుతాజా మాజీ సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ గొల్లపెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌతమ్ రాజ్ వైస్ చైర్మన్ పులపాటి రాజిరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల రాజిరెడ్డి, గడ్డం తిరుపతిరెడ్డి, నల్ల రాంరెడ్డి, కాసారపు ప్రవీణ్ మరియు మహంకాళి యూత్ సభ్యులు తదితరులు. ఉన్నారు



# మహా గర్జన సన్నాక సదస్సు

ప్రజా గొంతుక /మల్యాల ఆగస్టు మల్యాల మండలంలో మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల్ కన్వీనర్ ముప్పారపు రామస్వామి ఆధ్వర్యంలో సర్వాపూర్ గ్రామం లో ఎమ్మార్పీఎస్ నాయకులు వృద్ధులు, వికలాంగుల, ఒంటరి మహిళల ఆసరా పెన్షన్ నిర్వహించడం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ పాల్గొని వారు మాట్లాడుతూఆసరా పెన్షన్ దారులకు 2000 నుండి నాలుగు వేయిల వరకు, వికలాంగులకు4000 నుండి 6000 వేయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, సెప్టెంబర్ 5న గంగధర లోని వాస్ గార్డెన్ లో మహాగర్జన సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ వస్తున్నారు సమయం సాయంత్రం 04 : గంటలకు వికలాంగులు వృద్ధులు ఒంటరి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలనీ కోరారు..ఈ కార్యక్రమంలో కొత్తూరి నర్సయ్య, భూత్కూరి శేఖర్, పోచయ్య, కొత్తూరి ఎల్లయ్య, మల్యాల లక్ష్మి, లంక ప్రమీల, శనిగరపు మల్లవ్వ, లంక రాజవ్వబూత్కూరి ఉమ, కొత్తూరి సరోజ, కొత్తూరి లక్ష్మి మల్యాల నాగయ్య, లచ్చయ్య, రుక్కమ్మా, కొమ్ము సరోజన తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం5 సెప్టెంబర్2025

## ముడి పత్తిపై దిగుమతి సుంకం రద్దు చేయొద్దు

సంయుక్త కిషన్ మోర్చా డిమాండ్ప్రజా గొంతుక సెప్టెంబర్ 4 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి ములకలపల్లి మండల కేంద్రంలో ముడిపత్తి పై 11 శాతం దిగుమతి సుంకాన్ని రద్దు చేయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా ఎస్కెఎం ములకలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ జీవో కాపీలను దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు మాట్లాడుతూ.పత్తికి ఎంఎస్పి సి2ప్లస్50 శాతంతో క్వింటాకు రూ.10,075 చొప్పున ప్రకటించాలని,ఆత్మహత్య చేసుకున్న బాధిత రైతు కుటుంబానికి రూ.25 లక్షలు చొప్పున పరిహారంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.రైతుల సంక్షేమానికి,వ్యవసాయ రంగానికి నష్టం చేసే ఫారెన్ ట్రేడ్ అగ్రిమెంట్ ఎఫ్టిఎ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.పత్తిపై దిగుమతి సుంకాన్ని రద్దు చేసే నోటిఫికేషన్ పత్రాలను దగ్ధం చేయాలని ఎస్ కే యం ఇచ్చిన పిలుపుమేరకు జీవో కాపీలను దగ్నంచేయటం జరిగిందన్నారు పత్తి పండించే గ్రామాల్లో బహిరంగ సభలు నిర్వహించి,సి2ప్లస్50 శాతం ఎంఎస్పికి తీర్మానాలను గ్రామసభల్లో ఆమోదించాలని సూచించారు.మండల కేంద్రాల్లో,జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చారు.పార్లమెంట్ సభ్యుల కార్యాలయాలను.నివాసాల ముట్టడికి పిలుపునిచ్చారు.1991 నుంచి వ్యవసాయాన్ని ప్రభావితం చేసే నవ ఉదారవాద సంస్కరణలు అమలు చేసిన




తరువాత అప్పుల కారణంగా రైతుల ఆత్మహత్యలు సర్వసాధారణంగా మారాయని అన్నారు.ప్రభుత్వ డేటా ప్రకారం ఇప్పటి వరకు 4.5 లక్షలకు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని,ఇప్పుడు ప్రభుత్వం అటువంటి డేటాను నిర్వహించే బాధ్యత నుండి విరమించుకుందని విమర్శించారు.మోడీ ప్రభుత్వంలో రోజుకు 31 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని,కానీ గత 11 ఏళ్లుగా మోడీ ప్రభుత్వం రైతులకు ఎటువంటి రుణమాఫీ పథకాన్ని అందించలేదని పేర్కొన్నారు.అయితే రూ.16.11 లక్షల కోట్ల కార్పొరేట్ రుణాన్ని మాత్రం రద్దు చేశారని అన్నారు.2025 మార్చి–ఏప్రిల్ రెండు నెలల్లోనే మహారాష్ట్రలో 479 రైతు ఆత్మహత్యలు నమోదయ్యాయని మంత్రి మకరంద్ జాదవ్ 2025 జులై 4న రాష్ట్ర శాసనసభకు తెలియజేశారని గుర్తు చేశారు.2025 మార్చిలో మరాఠ్వాడ,విదర్భ ప్రాంతాల్లో 250 ఆత్మహత్యలు జరిగాయని మంత్రి తెలిపారన్నారు.2025 ఏప్రిల్లో రాష్ట్రంలో 229 రైతు ఆత్మహత్యలు నమో దయ్యాయని అన్నారు.2014 నుండి నష్ట పరిహారాన్ని వెంటనే రూ.25 లక్షలకు పెంచాలని ఎస్కెఎం.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తోందన్నారు.సెప్టెంబర్ 10 వ తేదీన కొత్తగూడెం లో జరిగే జిల్లా సదస్సు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నుపా భాస్కర్,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ,రైతు సంఘం నాయకులు ఉకంటి రవికుమార్,నకిరేకంటి నాగేశ్వరరావు యర్రా గొర్ల రామారావు మండల నాయకులు నిమ్మల మధు,నూప సరోజిని,కుంజ రమూర్తి,తేజవాత్ జగ్గ మరియు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణాని

నిధుల మంజూరు కొరకు ఎమ్మెల్యే కు వినతిపత్రం ప్రజా గొంతుక/మల్యాలమల్యాల మండల మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికై మండలం లో గల అన్నిగ్రామాల కుల సంఘాల సహకారం తో రెండు గుంటల ప్లాట్ కొనుగోలు ద్వారా సమకూర్చుకునగా ... నూతన భవన నిర్మాణ నిధుల మంజూరు నిమిత్తమై చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ని మండల సంఘ ప్రతినిధులు గురువారం రోజున కల్సి విన్నవించగా సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో సత్తయ్య పటేల్ మరాటి , శ్రీనివాస్ పటేల్ మరాటి , గంగాధర్ పటేల్ దోనకంటి , సురేష్ పటేల్ నులుగొండ , శ్రీనివాస్ పటేల్ ముద్దం , మల్లేశం పటేల్ గాండ్ల , ప్రవీణ్ పటేల్ దిండు , రమేష్ పటేల్ వంగల తదితరులు పాల్గొన్నారు.



## అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న

మాజీ మున్సిపల్ చైర్మన్..... బుర్రి శ్రీనివాస్ రెడ్డినల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:04 గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా హైదరాబాద్ రోడ్ లోని రాఘవేంద్ర కాలనీలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు రెండు వేల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సత్తిరెడ్డి, మాజీ కౌన్సిలర్ బొజ్జ నాగరాజు, కాంగ్రెస్ నాయకుడు ఇటికాల శ్రీనివాస్, షిరిడి సాయిబాబా దేవాలయ చైర్మన్ రాంబాబు, రాజేష్ రెడ్డి, కృష్ణ, శేఖర్ రెడ్డి, శ్రీమన్నారాయణ, శ్రీనివాస్, కిరణ్, రాములు, పిచ్చయ్య, సత్యనారాయణ, ఇటికాల శ్రీకాంత్, శ్రీదేవి, పద్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.





### ఘనంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తెలంగాణ

## రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి పింగిలి రాకేష్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పింగిలి రాకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు రాబోయే రోజులలో రాకేష్ మరిన్ని ఉన్నతమైన పదవులు పొంది ముందుకు సాగాలని కాంగ్రెస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు నిస్వార్థ సేవకుడిగా పేరొందిన రాకేష్ అన్ని తరాల వారితో అన్ని వర్గాల వారితో సత్సంబంధాలు కలిగి ఉన్నాడని సేవా దృక్పథం కలిగి ఉన్న నాయకుడని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొన్నగంటి మల్లన్న రామకృష్ణ శివ సూర్య నవీన్ శంకర్ ప్రవీణ్ దిలీప్ తదితరులు కాంగ్రెస్ నాయకులు కలిసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు



## చౌటుప్పల్ కాంప్లెక్స్ నందు సహస్ర దీపారాధన

గోశిక సుమతి కరుణాకర్ మాజీ ఎంపీటీసి చౌటుప్పల ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని చౌటుప్పల్ కాంప్లెక్స్ నందు గత పది సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సహస్ర దీపారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోశిక సుమతి మాట్లాడుతూ దీపారాధన అంటే దిక్పాలకులతో పావనం చేసి ,స్వాగతం పలుకుతూ, ధనం, ధాన్యం, దోషాలు లేకుండా, నరగోష ,లేకుండా ఆ భగవంతుడిని, దీపారాధనతో మన వ్యాపార కుటుంబం లో అష్ట ఐశ్వర్యాలు కలగాలని, దేశం లోని ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్ధన అని అన్నారు. దిపో జ్యోతి: పరం బ్రహ్మ, దీప: సర్వతమో పహా: దీపేన సాధ్యతే సర్వం సందయదీప్ నమోస్తుతి, అని అన్నారు. దీప కాంతి అంధకారాన్ని ప్రాలదోలుతుందని, దీపం అంటే భగవంతుడితో సమానమని అన్నారు. అనంతరం మహిళా భక్తుల చేత మహా నైవేద్యం ప్రసాద వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ కాంప్లెక్స్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బద్దం లింగారెడ్డి, మస్రం యాదగిరి, గోలి యాదగిరి, విష్ణు, మల్లేష్, గోశిక పాండు, గోశిక స్వామి,లక్ష్మయ్య, సత్యనారాయణ, జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటిట సంబరాలు మంత్రి లక్ష్మన్ కుమార్

గొల్లపల్లి మండలం లొత్తునూరు గ్రామంలో ప్రభుత్వం తరపున 20 మంది లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ పత్రాల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా అధికారులతో కలిసి హాజరై అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పత్రాలను అందజేసి అనంతరం ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గుపోశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని, అత్యంత పేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఇండ్లు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. విడతల వారీగా ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత ఆర్ టి సి ప్రయాణం, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, 50 వేల ఉద్యోగాల కల్పన వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి ఇసుక ఉచితంగా ఇవ్వడమే కాకుండా, సిమెంట్, స్టీల్ ధరలను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇళ్ల నిర్మాణంలో బేస్మెంట్, ఇతర దశలు పూర్తి కాగానే పంచాయతీ కార్యదర్శులకు సమాచారం అందజేయాలని, వారు నిర్మాణ దశలను ఆన్లైన్లో అప్‌డేట్ చేయడం ద్వారా లబ్ధిదారులకు బిల్లులు త్వరగా విడుదల అవుతాయని మంత్రి స్పష్టం చేశారు.ఇంత పెద్ద ఎత్తున పేదల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుంటే, దాన్ని ఓర్వలేక బి ఆర్ ఎస్ బి జె పి పార్టీలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ ఆస్తి తగాదాల్లోనే చిక్కుకుని పోయిందని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## మూల రాజిరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మూల రాజిరెడ్డి మృతి పార్టీ కి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అన్నారు . జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి కి సమాచారం తెలియజేయడంతో కార్యకర్తలను నాయకులను ఆదేశించడంతో రాజిరెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించాలని నాయకులను కార్యకర్తలను వారి ఇంటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండు రోజులలో ఆ కుటుంబ సభ్యులను డిసిసిఅధ్యక్షుడుపరామర్శించనున్నట్లు నాయకులు తెలియజేశారు.

ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, మాజీ ఎంపిటిసి ఎండి మసూద్, జిల్లా సందీప్, గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు, మట్టి బాలరాజు, మాసాపేట రవీందర్ రెడ్డి, పిన్నింటి నారాయణరెడ్డి, బాలకిషన్ గౌడ్, మట్టి శ్రీనివాస్, జంగిలి స్వామి, ఏళ్ల చంద్రారెడ్డి , అంబాల ఆగయ్యగౌడ్, జ్యోతి భాస్కర్,మ్యకల రమేష్ , గంగరబోయినమహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సిద్దేశ్వరుడి దేవస్థాన హుండీల లెక్కింపు...

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొడువటూరు గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానం, నందు గురువారం రోజున హుండీలు విప్పి లెక్కించగా 5.00.345 ఐదు లక్షల ముడు వందల నలభై ఐదు,వచ్చినవి అని తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ , ఎం వెంకటలక్ష్మి కార్యనిర్వాహణాధికారి చిందం వంశీ, దేవస్థాన కమిటీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి ,ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ ప్రధానఅర్చ కులు ఓం నమశివాయ ,అర్చకులు మరియు సిబ్బంది శ్రీ వెంకటేశ్వర సేవా సమితి మహబూబ్ ఆలయ సిబ్బంది శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.